






# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 236 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు శనివారం 3 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 236 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SAT 3 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




మూడేళ్ల తర్వాత అమరావతి సిటీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ మళ్లీ రావాలి: చంద్రబాబు

## అమరావతి ఒక నగరం కాదు...

# ఒక శక్తి

### అమరావతి పునర్ నిర్మాణానికి బటన్ నొక్కిన ప్రధాని మోదీ

- అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవం
- రాజధాని అమరావతిలో భారీ సభ
- లక్షలాది మంది సమక్షంలో రాజధాని పనులకు శ్రీకారం చుట్టిన మోదీ
- వర్చువల్ గా రూ.58 వేల కోట్ల విలువైన పనులకు శ్రీకారం
- ఏపీ సీఎం చంద్రబాబుపై ప్రశంసలు

గన్నవరం విమానాశ్రయం వద్ద ప్రధాని మోదీకి ఘనంగా వీడ్కోలు పలికిన చంద్రబాబు, పవన్

వివరాలు 2లో..

## సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలకు నోటీసులు
- ఈడీ దాఖలు చేసిన చార్జిషీట్‌పై వివరణ కోరిన కోర్టు
- కేసు తదుపరి విచారణ మే 7కు వాయిదా



పెన్ పవర్ డెస్క్: నేషనల్ హెరాల్డ్ మనీ లాండరింగ్ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు జారీ చేసింది.

వివరాలు 2లో..

## నాకూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి



- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు బెదిరింపు కాల్స్
- స్పీకర్‌కు వచ్చిన కాల్స్ గురించి అడగ్గా వెల్లడించిన సీఎం
- బెదిరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశం
- మంగళూరు బజరంగ్ దళ్ కార్యకర్త హత్య నిందితులను పట్టుకోవాలని ఆదేశాలు

వివరాలు 2లో..

## మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఆపే దమ్ము ఎవరికీ లేదు

- అమరావతి పనుల పునఃప్రారంభ సభలో మంత్రి నారా లోకేష్ ప్రసంగం
- గత ప్రభుత్వ వైఖరిపై విమర్శలు, అమరావతి రైతుల త్యాగాలకు వందనం
- ప్రధాని మోదీ సహకారంతో అమరావతి అభివృద్ధి ఆగదని ధీమా
- పాక్ ఉగ్రదాడిపై తీవ్ర వ్యాఖ్యలు, కేంద్ర కులగణన నిర్ణయంపై హర్షం
- రాష్ట్రంలో భారీ పెట్టుబడులు, 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయమని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేశారు. ఈ సందర్భంగా వెలగపూడిలో ఏర్పాటు చేసిన సభలో ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రసంగించారు.

వివరాలు 2లో..

## అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా తయారవుతుంది... గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసింది

- అమరావతి రైతుల పోరాటానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్న పవన్
- గత ప్రభుత్వం దివిసీమ ఉప్పెనలా అమరావతిని తుడిచి వేసిందని మండిపాటు
- మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా

వివరాలు 2లో..



## ఢిల్లీ ఏఐసీసీ ఆఫీసులో..ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశం

- పహల్గామ్ ఉగ్రదాడి, కులగణనపై ఖర్గే కీలక వ్యాఖ్యలు
- పహల్గామ్ దాడి అనంతర పరిణామాలపై ప్రభుత్వ వ్యూహంపై విమర్శ
- ఉగ్రవాదంపై పోరాటానికి కేంద్రానికి విపక్షాల సంపూర్ణ మద్దతు ఉంటుందని పునరుద్ఘాటన
- మృతి చెందిన వారికి అమరవీరుల హెూదా కల్పించాలని రాహుల్ గాంధీ డిమాండ్
- కులగణన కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ హర్షం

పెన్ పవర్ డెస్క్:పహల్గామ్ ఉగ్రదాడి జరిగి చాలా రోజులు గడుస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నిరోధించేందుకు ప్రభుత్వం వద్ద స్పష్టమైన వ్యూహం కొరవడిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సుమారు రెండు

వివరాలు 2లో..



## కాలుష్యం కట్టిడికి..ఢిల్లీలో కొత్తగా 400 ఎలక్ట్రిక్ బస్సులు..

# 2025చివరినాటికి 2080 బస్సులు

పెన్ పవర్ డెస్క్:ఢిల్లీలో ఎయిర్ పొల్యూషన్ కట్టిడికి అక్కడి ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా శుక్రవారం ( మే 2) 400 ఎలక్ట్రిక్ బస్సులను సీఎం రేఖా గుప్తా ప్రారంభించారు. 2025 చివరినాటికి మరో 2080 బస్సులను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఢిల్లీలో వాహనాలతో 45 శాతం కాలుష్యం సంభవిస్తుంది. వచ్చే ఏడాది నాటికి 100 శాతం ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ ను ఏర్పాటు చేసే దిశగా ఢిల్లీ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేఖాగుప్తా అన్నారు. రాజధాని రవాణాను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం

వివరాలు 2లో..



## ఎడిటర్ వ్యూ

# చిక్కడు.. దొరకడు..నెల్లూరు నేతతో మజాకానా?

కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఏప్రిల్ మూడో తేదీన ఆయన పోలీసుల ఎదుట హాజరు కావాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకూ ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా ఆయన మాత్రం దొరకడం లేదు. హైకోర్టులో కాకాణి గోవర్ధన్ రెడ్డి ముందస్తు బెయిల్ తిరస్కరించడంతో ఆయన అప్పటి నుంచి అదృశ్యమయ్యారు. అప్పటి నుంచి దాదాపు ఏడు బృందాలు పోలీసులు నిరంతరం గాలిస్తున్నాయి. ఎక్కడా ఆయన ఆచూకీ దొరకడం లేదు. గత కొన్ని రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి కనిపెట్టలేకపోవడంతో పోలీసులపై ప్రభుత్వం పెద్దలు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. దాదాపు నెల రోజుల నుంచి కాకాణి తప్పించుకుతిరుగుతున్న పట్టుకోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి.

**విచారణకు హాజరు కాకుండా...**

గత కొన్ని రోజులుగా కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసుల విచారణకు హాజరు కాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. హైకోర్టులో కూడా ఆయనకు ముందస్తు బెయిల్ రాకపోవడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి తప్పించుకుతిరుగుతుండటంతో నెల్లూరు, హైదరాబాద్, చెన్నై ప్రాంతాలకు వెళ్లిన పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై అక్రమ మైనింగ్ కేసులు నమోదయ్యాయి. ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదయింది. విచారణకు హాజరు కాకుండా ఉన్న కాకాణిని ఎలాగైనా అరెస్ట్ చేయాలని పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఎన్నిమార్లు ఇంటికి వెళ్లినా కుటుంబ సభ్యుల నుంచి మాత్రం ఒకటే సమాధానం. తమకు తెలియదని,

**సన్నిహితులపై నిఘా...**

కాకాణి గోవర్ధన్ రెడ్డి ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో పాటు ఆయన ఎక్కడకు వెళ్లారన్నది అర్థం కాకుండా ఉంది. పోలీసులు అన్ని రకాలుగా నిఘా పెట్టారు. కాకాణి గోవర్ధన్ రెడ్డికి సంబంధించిన సన్నిహితుల పై కూడా కన్నేసి ఉంచారు. వారి ఫోన్లను కూడా ట్రాప్ చేస్తున్నారు. అయినా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాత్రంఎవరికీ ఫోన్లు చేయడం లేదు. ఇలా దాదాపు నెల రోజుల నుంచి పోలీసుల కళ్లుగప్పితప్పించుకుని తిరుగుతుండటం పోలీసులకు సవాల్ గా మారింది. అనుమానం వచ్చిన అన్ని ప్రదేశాల్లో వెదుకుతున్నా ఆయన ఆచూకీ ఇసుమంత కూడా దొరకకపోవడంతో ఉన్నతాధికారుల చేత చీవాట్లు తింటున్నారు. మొత్తం మీద కాకాణి గోవర్ధన్ రెడ్డి పోలీసులకు చిక్కడు దొరకడు అన్న రీతిలో తప్పించుకుతిరుగుతున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేశారు.

# అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి

అమరావతి: ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్?కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం (మే 2) ఆంధ్రప్రదేశ్?లోని వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి రీస్టార్ట్ పనులు షురూ అయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్?కు గ్రోత్ ఇంజిన్?గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలైందన్నారు.

దివంగత ఎన్టీఆర్ వికసిత్ ఏపీ కోసం కలలు కన్నారని.. మనమందరం కలిసి ఆయన కలను సాకారం చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోని పలు అభివృద్ధి చెందిన దేశాలు రైల్వే వ్యవస్థపై ఫోకస్ చేశాయని.. ఇందులో భాగంగానే మేం కూడా రైల్వే వ్యవస్థను ప్రక్షాళిస్తున్నామని తెలిపారు. ఏపీకి రూ.9 వలే కోట్ల విలువైన రైల్వే బడ్జెట్ కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ఏపీ రైల్వేలో వందశాతం విద్యుదీకరణ పూర్తి అయ్యిందని చెప్పారు.

**ఆ విషయంలో చంద్రబాబును మించిన నేత దేశంలో మరొకరు లేరు : ప్రధాని మోదీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేశారు. రాజధాని పనులను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని మోదీ... అనంతరం తెలుగులో తన ప్రసంగం మొదలుపెట్టారు. దుర్గమ్మ తల్లి కొలువై ఉన్న పుణ్యభూమిలో మీ అందరినీ కలుసుకోవడం ఆనందంగా ఉందని వెల్లడించారు. గవర్నర్ అబ్దుల్ నజీర్, నా మిత్రుడు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం, శక్తిమంతుడు పవన్ కల్యాణ్ కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు.

"ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నాను. నాకు కనిపిస్తోంది ఒక నగరం మాత్రమే కాదు... ఒక స్వప్నం సాకారం కాబోతోందన్న భావన కూడా కలుగుతోంది. ఒక కొత్త అమరావతి, ఒక కొత్త ఆంధ్రప్రదేశ్ సాకారం అవుతుంది. నేడు దాదాపు రూ.60 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశాం. ఇవి కాంక్రీట్ నిర్మాణాలు మాత్రమే కాదు... ఏపీ ఆశలకు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు వేయబోతున్నాయి. నేను వీరభద్రస్వామికి, అమరలింగేశ్వరస్వామికి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి సాష్టాంగ ప్రమాణం చేస్తూ, ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

ఇంద్రలోకానికి రాజధాని అమరావతి... ఇప్పుడది ఆంధ్రప్రదేశ్ కు రాజధాని. స్వర్ణాంధ్ర ప్రదేశ్ కు శుభసూచకం. అమరావతి ఒక నగరం కాదు... ఒక శక్తి. ఆంధ్రప్రదేశ్ ను ఆధునిక ప్రదేశ్ గా మార్చే శక్తి... ఆంధ్రప్రదేశ్ ను అధునాతన ప్రదేశ్ గా మార్చే శక్తి. ఐటీ, ఏఐ సహా అన్ని రంగాలకు అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారుతుంది. గ్రీన్ ఎనర్జీ, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి విలసిల్లుతుంది. అమరావతిలో మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంది. టెక్నాలజీ నాతో మొదలైనట్లు చంద్రబాబు ప్రశంసించారు. కానీ నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాదులో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారులను హైదరాబాద్ పంపించి అక్కడి ఐటీ అభివృద్ధిని అధ్యయనం చేయించాను. భారీ ప్రాజెక్టులు చేపట్టాలన్నా, త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనులు పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో మరెవ్వరూ లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశాను. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం మద్దతుగా నిలిచింది. అమరావతి అభివృద్ధికి కేంద్రం అన్ని రకాలుగా సహకరించింది... ఇక ముందు కూడా సహకరిస్తుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు అందిస్తుంది. ఆనాడు ఎన్టీఆర్ వికసిత ఏపీ కోసం కలలు కన్నారు... ఈనాడు మనందరం కలిసి ఎన్టీఆర్ కలలను నిజం చేయాలి. వికసిత భారత్ కు ఏపీ ఒక గ్రోత్ ఇంజిన్ లా ఎదగాలి. చంద్రబాబు గారూ, పవన్ కల్యాణ్ గారూ... ఇది మనం చేయాలి... మనమే చేయాలి.

ఏపీలో కనెక్టివిటీ పరంగా కొత్త అధ్యాయం మొదలవుతోంది. నాయుడుపేట-రేణిగుంట హైవే అందుకు నిదర్శనం. తిరుపతి వెంకన్న దర్శనం కోసం వెళ్లే వారు ఎంతో త్వరగా ఈ రహదారిపై ప్రయాణించే వెసులుబాటు కలుగుతోంది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం వేల కోట్ల రూపాయల సాయం చేస్తోంది." అని ప్రధాని మోదీ వివరించారు.

## మూడేళ్ల తర్వాత అమరావతి సిటీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ మళ్లీ రావాలి: చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పునర్ నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో అమరావతిని ప్రపంచం గర్వించేలా నిర్మిస్తామని, ఐదు కోట్ల ఆంధ్రుల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిరూపంగా నిలుపుతామని ధీమా వ్యక్తం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి 94 శాతం స్ట్రయిక్ రేట్‌తో చరిత్రాత్మక విజయం సాధించిందని చంద్రబాబు గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చేనాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ వెంటిలేటర్‌పై ఉందని, ప్రధాని మోదీ అండతో దానిని తిరిగి గాడిలో పెడుతున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. గత ఐదేళ్ల వైఎస్ఆర్‌సీపీ పాలనలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే బయటకు తీసుకొస్తున్నామని అన్నారు.

అమరావతి కేవలం ఒక నగరం కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల సెంటిమెంట్ అని ముఖ్యమంత్రి ఉద్ఘాటించారు. రాజధాని నిర్మాణం కోసం నాడు 29 వేల మంది రైతులు తమ భవిష్యత్తును త్యాగం చేసి 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారని గుర్తుచేశారు. చారిత్రకంగా అమరలింగేశ్వర స్వామి, కృష్ణానది, బౌద్ధారామాలకు నిలయమైన అమరావతి అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు చెప్పలేని కష్టనష్టాలు అనుభవించారని, వారి పోరాటం, త్యాగం మరువలేనిదని అన్నారు. అమరావతి ఉద్యమం లాంటి దాన్ని తన జీవితంలో చూడలేదని కొనియాడారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన ఏకపక్ష తీర్పుతో అమరావతికి మళ్లీ ప్రాణం పోశారని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని పునర్ నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజని చంద్రబాబు అభివర్ణించారు. ఐదు కోట్ల మంది ప్రజలు గర్వంగా 'ఇది మా రాజధాని' అని చెప్పుకునేలా అమరావతిని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. విద్య, వైద్య రంగాలకు కేంద్రంగా, ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలతో అనుసంధానమై ఉండేలా, గ్రీన్ ఎనర్జీతో కాలుష్య రహిత నగరంగా అమరావతిని అభివృద్ధి చేస్తామని వివరించారు. అమరావతిలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు చదువుకునేలా విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తామన్నారు.

గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని స్థాపించి ఐటీ విప్లవానికి నాంది పలికామని, దానిని నాటి ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రారంభించారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అదే స్ఫూర్తితో అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ఏఐ (కృత్రిమ మేధ) రంగంలోనూ ఏపీ దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడేళ్ల తర్వాత అమరావతి నగరం పూర్తిస్థాయిలో రూపుదిద్దుకున్నాక, మళ్లీ ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీ రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. అమరావతి అభివృద్ధికి మోదీ అందిస్తున్న సహకారం చిరస్థాయిగా నిలిచిపోతుందని, ఆయన ఆశీస్సులు తమకు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. కేవలం అమరావతే కాకుండా, రాష్ట్రంలోని అన్ని 26 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పునరుద్ఘాటించారు.

## ఢిల్లీ ఏఐసీసీ ఆఫీసులో..ఖర్గే అధ్యక్షతన సీడబ్ల్యూసీ సమావేశం

- మొదటి పేజీ తరువాయి

గంటల పాటు జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ప్రధానంగా రెండు అంశాలపై చర్చించినట్లు ఖర్గే తెలిపారు. కులగణనపై తమ డిమాండ్‌ను ప్రభుత్వం అంగీకరించడంపై సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. ప్రజా సమస్యలపై నిజాయతీగా పోరాడితే, మొండి ప్రభుత్వమైనా తలవంచక తప్పదని రాహుల్ గాంధీ నిరూపించారని పేర్కొన్నారు. అయితే, కులగణన ప్రక్రియ పూర్తయ్యేంత వరకు పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని తీసుకున్న నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతించినప్పటికీ, దానిని ప్రకటించిన సమయం మాత్రం ఆశ్చర్యానికి గురిచేసిందని ఖర్గే వ్యాఖ్యానించారు. తమ పార్టీ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గిందని, అయితే ఈ నిర్ణయం వెనుక ఉద్దేశాలపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు.

పహల్గామ్ ఉగ్రదాడి అనంతర పరిస్థితులు, భద్రతా వైఫల్యాలపై కూడా సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. దేశ ఐక్యత, సమగ్రతకు భంగం కలిగించే ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఉగ్రవాదంపై పోరులో కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీతో పాటు విపక్షాలన్నీ మద్దతుగా నిలుస్తాయని మరోసారి స్పష్టం చేశారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ గాంధీ పరామర్శించారని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని, మృతులకు అమరవీరుల హోదా కల్పించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు. దేశ భద్రత విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, ఉగ్రవాదాన్ని సమష్టిగా ఎదుర్కోవాలని సీడబ్ల్యూసీ అభిప్రాయపడినట్లు ఖర్గే వివరించారు.

## మోదీ శంకుస్థాపన చేసిన అమరావతిని ఆపే దమ్ము ఎవరికీ లేదు

**చంద్రబాబుపై కక్షతో...!**

గత ప్రభుత్వం చంద్రబాబుపై వ్యక్తిగత కక్షతోనే అమరావతిని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేసిందని మంత్రి లోకేశ్ విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో ఐదేళ్లు కాలయాపన చేశారే తప్ప, రాజధానిలో ఒక్క ఇటుక కూడా వేయలేదని ఆరోపించారు. అమరావతి కోసం 1,631 రోజుల పాటు అలుపెరగని పోరాటం చేసిన రైతుల త్యాగాలను ఆయన గుర్తుచేసుకున్నారు. "నాడు 8 ఏళ్ల పిల్లాడి దగ్గర నుండి 80 ఏళ్ళ వృద్ధుల వరకూ జై అమరావతి అంటూ జెండా పట్టారు. జై అమరావతి అన్నందుకు అనాడు రైతులకు సంకెళ్లు వేసారు, అమరావతి ఉద్యమంలో పాల్గొన్నందుకు మహిళా రైతుల్ని పోలీసుల బూటు కాలితో తన్నించారు. అమరావతి ఉద్యమంలో 270 మంది రైతులు చనిపోయారు. 3 వేల మంది పై అక్రమ కేసులు పెట్టారు. ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాన్ని మాత్రం ఆపలేకపోయారు" అని వివరించారు. ఉద్యమంలో పాల్గొన్న రైతులపై అక్రమ కేసులు బనాయించారని, మహిళలపై దాడులు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పోరాడిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. "ఆపడానికి, పీకడానికి అమరావతి ఎవరి ఇంట్లో పెరటి మొక్క కాదు, ఇది జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**ఇప్పుడు ఆపండి చూద్దాం...!**

ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అమరావతి అభివృద్ధి పనులు తిరిగి ఊపందుకున్నాయని, ఇక రాజధాని నిర్మాణాన్ని ఎవరూ ఆపలేరని ('అన్‌స్టాపబుల్' అని) లోకేశ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ఆపే దమ్ము ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ ఉందని, కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడతాయని అన్నారు.

## సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఈ కేసులో దాఖలు చేసిన చార్జిషీట్‌ను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, దీనిపై వివరణ ఇవ్వాలని వారిని ఆదేశించింది. గతంలో సరైన పత్రాలు లేవన్న కారణంతో నోటీసుల జారీకి నిరాకరించిన కోర్టు, తాజాగా ఈడీ అభ్యర్థన మేరకు చర్యలు చేపట్టింది. చార్జిషీట్‌పై విచారణకు ముందు నిందితుల వాదనలు వినాల్సి ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. ప్రత్యేక న్యాయమూర్తి విశాల్ గోగ్నే ఈ నోటీసులు జారీ చేస్తూ, తదుపరి విచారణను మే 7వ తేదీకి వాయిదా వేశారు.

## నాకూ బెదిరింపు కాల్స్ వస్తున్నాయి

**పెన్ పవర్ డెస్క్:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సైతం తనకు బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ యూటీ ఖాదర్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్స్ వచ్చిన విషయంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. "అవును.. నాకు కూడా బెదిరింపు ఫోన్ కాల్స్ వస్తున్నాయి. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇచ్చాం. బెదిరింపులకు పాల్పడుతున్న వారిని గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించాం" అని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య విలేకరులతో అన్నారు. తనకు వస్తున్న బెదిరింపులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ఇటీవల మంగళూరులో జరిగిన బజరంగ్ దళ్ కార్యకర్త సుహాస్ శెట్టి హత్య ఘటనపై కూడా ముఖ్యమంత్రి స్పందించారు. ఈ హత్య కేసులో ప్రమేయమున్న నిందితులను వీలైనంత త్వరగా గుర్తించి, అరెస్టు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించినట్లు తెలిపారు. మంగళూరులో సుహాస్ శెట్టిని నడిరోడ్డుపై కొందరు దుండగులు కత్తులతో దాడి చేసి దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన నేపథ్యంలో మంగళూరులో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. నగర పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధాజ్ఞలు విధించి, ప్రజలు గుంపులుగా గుమిగూడటాన్ని, ఊరేగింపులు, నినాదాలు చేయడాన్ని నిషేధించారు. సుహాస్‌ను పథకం ప్రకారమే హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో తేలినప్పటికీ, హత్యకు గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా తయారవుతుంది... గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేసింది

**పెన్ పవర్ డెస్క్:** ఏపీ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభోత్సవ సభలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రసంగిస్తూ రాజ ధాని రైతులపై ప్రశంసలు కురిపించారు. ఒక్క పిలుపుతో రాజధాని కోసం వేలాది ఎకరాల భూమిని ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేసిన పోరాటానికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నానని చెప్పారు. అమరావతి రైతులు కేవలం భూములు మాత్రమే ఇవ్వలేదని... రాష్ట్రానికి భవిష్యత్తును ఇచ్చారని అన్నారు. ధర్మ యుద్ధంలో అమరావతి రైతులు గెలుపొందారని చెప్పారు. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు తాము బాధ్యులుగా ఉంటామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. రాజధానిని అద్భుతంగా నిర్మించి అమరావతి రైతుల రుణం తీర్చుకుంటామని చెప్పారు. ఎన్డీయే కేంద్రం, రాష్ట్రం సమన్వయంతో ఏపీ అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. దివిసీమ తుపానులా అమరావతిని గత ప్రభుత్వం తుడిచిపెట్టిందని

విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో అమరావతి రైతులు నలిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతి రైతుల త్యాగాలను మర్చిపోలేమని చెప్పారు.

పహల్గామ్ దుర్ఘటనలో 27 మంది మరణించారని... ఈ సమయంలో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ప్రధాని మోదీ అమరావతి కోసం ఇక్కడకు రావడం... అమరావతిపై ఆయనకున్న ఇష్టానికి నిదర్శనమని పవన్ అన్నారు. ఎంతో విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు అని కితాబిచ్చారు. ఎంతో దూరదృష్టితో హైదరాబాద్ లో హైటెక్ సిటీని నిర్మించిన చంద్రబాబు... ఇప్పుడు అమరావతికి శ్రీకారం చుట్టారని చెప్పారు. మోదీ, చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దూసుకుపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

### కాలుష్యం కట్టిడికి..ఢిల్లీలో కొత్తగా 400 ఎలక్ట్రిక్ బస్సులు..

## 2025 చివరినాటికి 2080 బస్సులు

- మొదటి పేజీ తరువాయి

ఎలక్ట్రిక్ వెహికల్ (EV) విధానంపై పనిచేస్తోందని చెప్పారు. మరోవైపు దేశరాజధాని ఢిల్లీలో శనివారం ఉదయం భారీ వర్షాలు కురిశాయి. ఢిల్లీ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లపై చెట్లుకూలిపోవడంతో ట్రాఫిక్ జామ్ తో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెట్టుకూలి ఓ ఇంటిపై పడటంలో ముగ్గురు పిల్లలో సహా తల్లి చనిపోయింది. ఢిల్లీలో భారీ వర్షాలకు ప్రభావితం అయిన ప్రాంతాలను సీఎం రేఖాగుప్తా పరిశీంచారు. సహాయ చర్యలను మంత్రుల, అధికారులతో పర్యవేక్షించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు బాధపడకుండా అన్ని చర్యలు చేపట్టామని రేఖా గుప్తా చెప్పారు.

పెన్ పవర్ ప్రకాశం



# అతలాకుతలం చేసిన వర్షం

ఆఖరి దశలో పొగాకు కు భారీ నష్టం

గాలికి నెలకూలిన పొగాకు షెడ్లు -నెలకూలిన విద్యుత్ స్తంభాలు

పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం -రైతుకు దెబ్బ మీద దెబ్బ



**గిద్దలూరు పెన్ పవర్ మే 2**

గిద్దలూరు, పరిసరగ్రామాల్లో గురువారం సాయంత్రం నుంచి భారీ ఈదురుగాలు, ఉరుములు, మెరుపులతో కురిసిన భారీ వర్షానికి జన జీవనానికి అతలాకుతలం అయ్యింది. దాదాపు గంటసేపు ఈ వాతరణంలో ఏమి జరుగుతోందని జనజీవనం అయోమయంలో పడి పోయింది. ఒకప్రక్క ఈదురుగాలులకు విద్యుత్ సంభాలు నెలకూలగా మరోవైపు ఎక్కడ పిడుగులు పడతాయో తెలీని పరిస్థితి. ఆకాశంలో తీగల లాంటి మెరుపులు, పెళ్ల పెళ్ల భారీ ఉరుములతో వర్షం దీంతో ప్రజలు అంధకారంలో అరచేతిలో ప్రాణాలు పెట్టు కుని బిక్కుబిక్కుమంటూ గడిపారు. గిద్దలూరు లో భారీగా 48. 4 మీ మీల అత్యధిక వర్షం కురిసింది. మండలంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నేల కొరిగి పోటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడి అంధకారంలో ఉండిపోవాల్సిన పరిస్థితి ప్రజల కు ఏర్పడింది. ఈ ఆకాలవర్షానికి ఆఖరి దశలో ఉన్న పొగాకు పంటకు అపారనష్టం వాటిల్లిందని ఆరైతాంగం వాపోతున్నారు. అమ్మకానికి సిద్ధమైన పొగాకు బేళ్ళు తడిసి ముద్దెయి పోగా , పలు చోట్లా పొగాకు ఆరబెట్టే షెడ్లు ఆరబెట్టిన పోగాకుతో నెలకూలి నష్టం కాలిగించాయి. కొన్ని ప్రాంతాల్లో ఇంకా ఒకటి, రెండు మూడు కొట్లకు పొగాకు పొలాలోనే ఉండి మంకు కారిపోయి నష్టం కలిగించటంతో రైతు లబోదిబో మంతున్నారు. అసలే ఈ ఏడాది పొగాకు కు సరైన గిట్టుబాటు ధరలేక తలడిల్లి పోతున్న రైతుకు ఈ వర్షం పుండు మీద కారం చల్లిన చందంగా మారింది. పలు చోట్ల భారీ వృక్షాలు రోడ్ల పై నెలకూలాయి . ఫలితంగా రాకపోక లకు అంతరాయం ఏర్పడింది. అయితే ఈ వర్షం వలన నేల బాగా తడిసిందని , నేల ఆరిన వెంటనే దుక్కులు దున్ని పొలాలను చదును చేసుకుని తదుపరి వర్షం కురిస్తే పైర్లు వీసుకోవచ్చని వ్యవసాయశాఖ అధికాలు తెలిపారు. గురువారం కురిసిన వర్షం గిద్దలూరు లొనే అత్యధిక వర్షపాతమని కంభం లో 4.0 మీ మీలు , బెస్తవారిపేట 1.8 మీ మీలు, అర్ధవీడు 6.0 మీ మీలు రాచర్ల 11.4 మీ మీ లు కోమరోలు లో 13. 4 మీ మీ ల వర్షం మాత్రమే కురిసిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. గిద్దలూరు లొనే 48 4 మీ మీ అత్యధిక వర్షం నమోదు అయిందని తెలిపారు. కాగా గిద్దలూరు పరి సర ప్రాంతాల్లో ఇటీవల కురిసి వర్షాలకు పండ్ల తోటలు బొప్పాయి , మామిడి, అరటి లాంటి పంటలు పూర్తిగా పోయాయి . దేనితో రైతు పై ప్రకృతి కన్నెర్ర చేస్తూనే ఉంది . రైతులు కోలుకునే పరిస్థితే కనుచూపుమేరలో కనిపించటం లేదని రైతు ఆవేదనకు అవధులు లేవనే చెప్పాలి.

## కొమరోలు మండలంలో ఉధృతమైన పెనుగాలులకు

# నేలకొరిగిన అరటిపంట

**అరటిపంట రైతుల పాలిట శాపంగా మారిన పెనుగాలులు.**

**గురు ,శుక్రవారాలలో వీచిన పెనుగాలులకు పది హెక్టార్లలో నేలకొరిగిన అరటి తోటలు.**

**వరుస నష్టాలతో కుదేలై కూర్చున్న రైతులు.**

**పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నా అరటి పంట రైతులు.**

**25 ఎకరాలలో అరటి పంటకు నష్టం జరిగినట్లుగా ప్రాథమిక అంచనా వేసిన ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ.**

**కొమరోలు పెన్ పవర్ మే 2.**

కొమరోలు మండలంలో గురు, శుక్రవారాల్లో వీచిన ఉధృతమైన పెనుగాలులకు అరటి తోటలు నేలకొరిగాయి. దీనితో రైతులు వరుస నష్టాలను భరిస్తూ తలలు పట్టుకుని కూర్చు న్నారు. కొమరోలు మండలంలోని ముక్తాపురం, కొమరోలు, రెడ్డిచెర్ల, పామూ రు పల్లె, బ్రాహ్మణపల్లె ,గోనే పల్లె, తదితర గ్రామాల రైతులు తమ పొలాల్లో ఈ ఏడాది 150 ఎకరాలలో అరటిపంట సాగు చేశారు. పంట కోతకు వచ్చే దశలో పెనుగాలులు రైతుల పాలిట శాపంగా మారాయి .గత నెలలో 1వ తేదీ నుంచి 15 తేదీ వరకు వరుసగా పెనుగాలు వీచాయి. దీనితో అరటిపంట చెట్లు నేలకొరిగి రైతులను తీవ్ర కష్టనష్టాలకు గురిచేశాయి. వాటి నుంచి కోలుకోక ముందే ఈనెల ఒకటి, రెండు తేదీలలో వీచిన ఉధృతమైన పెనుగాలులకు అరటిపంట పూర్తిగా దెబ్బ తిన్నది . ఈనెల ఒకటవ తేదీ గురువారం సాయంత్రం దాదాపు రెండు గంటల పాటు ఉధృతమైన పెనుగాలులు వీచాయి. వాటితోపాటు ఉరుములు మెరుపులతో వర్షం కూడా కులిసింది. ఉధృతమైన పెనుగాలులకు మండలంలో సాగుచేసిన అరటి సాగులో దాదాపు 25 ఎకరాలలో పంట పూర్తిగా దెబ్బ తిన్నది. ఆ మేరకు గిద్దలూరు ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ ప్రాథమిక అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. గత రెండేళ్లుగా అరటి పంటకు మంచి గిరాకీ ఉన్నది .ధర కూడా ఆశాజనకంగా ఉండటంతో మండలంలోని రైతులు అరటి పంట సాగుకు ఉత్సాహం చూపారు. పంట చేతికందే సమయంలో ఉధృతమైన పెనుగాలులు వీచి పంటను నేలపాలు చేసి తమను నట్టేట ముంచాయని, పెనుగాలులు తమ పాలిట శాపంగా మారాయని రైతులు వాపోతున్నారు .ఎన్నో ఆశలతో భారీ పెట్టుబడులతో సాగుచేసిన అరటి పంట చెట్లు పెనుగాలుల బారినపడి కళ్ళముందే విరిగిపడి ,నేలకొరిగి పొలం అంతా బీభత్సంగా మారడంతో రైతులు కన్నీరు మున్నిరవుతున్నారు. ఇక ఈ ఏడాది మండలంలో రైతులు 70 ఎకరాలలో బొప్పాయి, 50 ఎకరాలలో నిమ్మ పంట సాగు చేశారు .తాటిచెర్ల తదితర గ్రామాల రైతులు అధిక విస్తీర్ణంలో నిమ్మ పంట సాగు చేశారని ఉద్యానవన శాఖ అధికారిని విష్ణు ప్రియ తెలిపారు. మండలంలోని పలు గ్రామాల రైతులు 80 ఎకరాలలో మామిడి పంట సాగు చేయగా, అందులో దాదాపు 40 నుంచి 50 ఎకరాలలో అల్లినగరం రైతులు సాగు చేశారని ,నల్లగుంట్ల ,తాటిచెర్ల తదితర గ్రామాలు రైతులు కూడా మామిడి పంట సాగు చేశారని ఆమె చెప్పారు. అయితే పెనుగాలులకు అత్యధిక శాతం అరటి పంటలకు నష్టం వాటిలిందని విష్ణు ప్రియ తెలిపారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రోజు మార్చి రోజు పెనుగాలులు వీచడంతో అరటి పంట కు నష్టం వాటిలిందని, ఇక ఈ నెల 1వ తేదీ గురువారం సాయంత్రం వేచిన ఉదృతమైన పెనుగాలులకు అరటిపంట కు భారీ నష్టం జరిగిందని ఆమె తెలిపారు. కావున ప్రభుత్వం పంట నష్టాలను అంచనా వేసి తమకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మండలంలో అరటి పంట సాగు చేసిన రైతులు వేడుకుంటున్నారు.







# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

బుర్రా మధుసూదన్ యాదవ్ -పొగాకు వేలం కేంద్రాన్ని పరిశీలించిన వైకాపా నాయకులు

వైకాపా హయాంలో రైతులకు గిట్టుబాటు ధరలు













**కందుకూరు పెన్ పవర్, మే 2**

పొగాకు రైతులకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని పొగాకు వేలం కేంద్రాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. అనంతరం అధికారులకు రైతులతో కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మార్కెఫెడ్ ద్వారా రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా ద్రోహం చేస్తున్నారని అన్నారు. గత ఏడాది 36,000 ధర ఉన్న పొగాకు నేడు 26,000 మాత్రమే ఉందని అన్నారు. దీంతో గత ఏడాది కంటే ఈ ఏడాది రైతులకు ఖర్చులు ఎక్కువ అయ్యాయని దీనికి తోడు ధరలు లేకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. రైతులకు వైకాపా, జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటుందని అన్నారు. మిర్చి పంట కూడా ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకోవాలని మధుసూదన్ యాదవ్ డిమాండ్ చేశారు. బుర్రా గంట వైకాపా నాయకులు తోకల కొండయ్య, చీమల వెంకటరాజా, గంగిరెడ్డి, షేక్ రఫీ, పెన్నా కృష్ణయ్య, ఈదర రమేష్ బాబు, అనుమోలు లక్ష్మీనరసింహం, అప్పన బోయిన రాజేష్, యన్నాబత్తిన మాల్యాద్రి, పల్నాటి చెన్నయ్య, మద్దసాని నవీన్ కృష్ణ, చంద్రమౌళి, కొత్త రాఘవరెడ్డి, నర్సారెడ్డి, వెంగళరావు యాదవ్, విజయ్, జిల్లెల్లమూడి కోటేశ్వరరావు, యద్ల మాధవరెడ్డి, తల్లపనేని గోపి, సంగా ప్రసాద్ తదితరులున్నారు.

# మానవత్వం చాటుకున్న పోలీసులు





**కందుకూరు పెన్ పవర్, మే 2:**

ప్రస్తుతం మండుతున్న ఎండల తీవ్రతకు అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి సందర్భంలో మందుబాబుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కందుకూరు పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ నుండి సురేష్ రెడ్డి చికెన్ షాప్ కు వెళ్లే దారి మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి మద్యం సేవించి ముళ్ళ చెట్లలో పడి ఉన్న దృశ్యం చూపరులకు బాధ కలిగించింది. దాంతో దగ్గరికి వెళ్లి చూస్తే ఆ వ్యక్తి కదిలాడకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్పృహతప్పి పడిపోయిన ఆ వ్యక్తిపై నీళ్లు చల్లి అతనిని కాపాడారు. ఆ వ్యక్తికి ఎటువంటి గాయాలు తగలకుండా ముళ్ళ చెట్ల నుండి బయటకు తీసుకొచ్చారు. దగ్గరుండి ఆ వ్యక్తి వివరాలు అడిగి తెలుసుకొని సురక్షితంగా వెళ్ళగలడు అనుకున్న తర్వాతే అక్కడి నుంచి పోలీసులు వెళ్లడం జరిగింది. దాంతో చూపరులు ఊపిరి పీల్చుకొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ వ్యక్తిని వివరాలు అడగగా బాపట్ల అని పని కోసం కందుకూరుకు వచ్చానని తెలిపారు.

# గిద్దలూరు పట్టణంలో ఆధార్ కేంద్రం ప్రారంభం



**గిద్దలూరు పెన్ పవర్ మే 2**

గిద్దలూరు పట్టణంలోని రాచర్ల రోడ్డు లోని సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సిటీ సంస్థ ఆధ్వర్యంలో ఆధార్ సేవ కేంద్రాన్ని శుక్రవారం మండల విద్యాశాఖ అధికారులు కావడి వెంకటేశ్వర్లు, నాగభూషణ్ రెడ్డి ప్రారంభించారు. ఈ ఆధార్ అప్డేట్ సెంటర్ లో ఆధార్ కార్డులో ఉన్న పేరు తప్పులను సరి చేసుకోవడంతో పాటు ఫోటో అప్డేట్, వేలిముద్రల అప్డేట్, చిరునామా మార్పులు, డేట్ అఫ్ బర్త్ మార్పులు చేసుకోవచ్చని ఆధార్ సెంటర్ నిర్వాహకులు నాగూర్ తెలిపారు. గిద్దలూరు పరిసర ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని గుర్తించి ప్రభుత్వం ఈ అవకాశాన్ని ప్రజలకు కల్పించిందని ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు, నాగభూషణ్ రెడ్డిలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సెయింట్ పాల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్ల రమేష్ , తదితర ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముస్లిం సోదరుల నిరసన



**దొనకొండ మే 2 పెన్ పవర్**

మండలంలో వక్స్ బోర్డ్ ఆస్తులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సవరణ బిల్లును రద్దు చేయాలంటూ దొనకొండ లోని ముస్లిం సోదరులు గురువారం రాత్రి విద్యుత్ దీపాలు ఆర్పి ప్రత్యేక నిరసన తెలిపారు ఆల్ ఇండియా ముస్లిమ్స్ పర్సనల్ లా వారి ఆదేశాల మేరకు రాత్రి 9 నుండి 9.30 గంటల వరకు మజీదులు గృహాలు వ్యాపార దుకాణాలు వీధుల్లో విద్యుత్ దీపాలను ఆర్పి వేశారు ముస్లిం పెద్దలు యుండి కాసిం షేక్ సర్దార్ షేక్ రసూల్ బాషా షేక్ కరిముల్లా రఫీ అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ రంగనాయకులు



**బెస్తవారిపేట,పెన్ పవర్ మే 2**

మండలంలోని పాపాయిపల్లి గ్రామములో బేస్తవారిపేట ఎంపీడీవో ఏ వి రంగనాయకులు శుక్రవారం పరిశీలించారు. ఉపాధి హామీ కార్మికులకు వేతన కూలి ఎక్కువ రావాలంటే టెక్నికల్ అసిస్టెంట్ ఇచ్చిన కొలతల మేరకు ఖచ్చితంగా పనులు చేయాలని వారికి సూచించారు. పి ఎం ఎస్ వై, పీఎం జె జె బి వై మొదలగు భీమా పథకముల గురించి ఆ యొక్క పథకాల ప్రయోజనాల గురించి తెలియజేశారు. మే నెలలో ఎండాకాలం కావున ఉపాధి హామీ కూలీలు ఉదయాన్నే 9 గంటల లోపల టెక్నికల్ అసిస్టెంట్లు ఇచ్చిన కొలతలను పూర్తి చేసుకోవాలన్నారు. ఏ వి రంగనాయకులు ఉపాధి హామీ కార్మికులకు వివరించడం జరిగింది. ఎపిఓ గురు కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ అంబటి రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రమణ,సీనియర్ మెట్లు పాల్గొనడం జరిగింది.

# పుట్టినరోజు పురస్కరించుకుని పేదలకు అన్నదానం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 02**

యువ పారిశ్రామికవేత్త శిద్ధా సురేష్ బాబు పుట్టిన రోజు సందర్భంగా శుక్ర వారం ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంలో కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముప్పూరి చలమయ్య వారి మిత్రబృందం ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి,నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారెళ్ళ సుబ్బారావు, యడ్లపల్లి సురేష్, గుడిపూడి అనిల్, మలినేని అశోక్, చింతం తిరుమల, తదితరులు పాల్గొన్నారు.



# ఏకాదశ వార్షిక మహోత్సవములు







**దొనకొండ మే 2 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనందాశ్రమ ఏకాదశ వార్షిక మహోత్సవములు ఘనంగా నిర్వహించారు ఉదయం 6 గంటల నుండి శ్రీ వీరబ్రహ్మ సుప్రభాతం ఎనిమిది గంటల నుండి ఆశ్రమంలో వేచి ఉన్న సకల దేవతలకు పంచామృత అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు చేశారు తొమ్మిది గంటల నుండి శ్రీ గోవిందమాంబవీరబ్రహ్మేంద్ర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవములు అంగరంగ వైభవంగా నిర్వహించారు అన్నప్రసాదవితరణ చేశారు సాయంత్రం 7:00 నుండి ఒంగోలు అచలానంద స్వామివారి ప్రియ శిష్యులు శ్రీ పరిపూర్ణ సిద్ధాంత స్వామి వారి ప్రవచనములు వచ్చిన భక్తులకు నేపాల్ రుద్రాక్ష వితరణ చేయడం జరిగింది రాత్రి 8 గంటల నుండి అచల ఆనంద స్వామి వారి కోలాట బృందం వారిచే కోలాటం బ్రహ్మంగారి నాటకం నిర్వహించినట్లు ఆనందాశ్రమం స్వామీజీ శ్రీ భైరవంద స్వామి తెలియజేశారు.

## జనగణన కుల గణన

# సాహసోపేతమైన నిర్ణయం

### ప్రధానమంత్రి నరేంద్రమోదీ ధన్యవాదాలు

### బిజెపి నాయకులు గుమ్మా రాముడు యాదవ్



**గిద్దలూరు పెన్ పవర్ మే 2**

స్థానిక గిద్దలూరు మీడియా సమావేశంలో జనగణన , కుల గణనపై మోడీ ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ , కాంగ్రెస్ కపటత్వాన్ని బహిర్గతం చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు గుమ్మా రాముడు యాదవ్ మాట్లాడారు రాబోయే జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చాలనే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం ఒక మైలురాయి అని బిజెపి ప్రకాశం జిల్లా శాఖ హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నదన్నారు. ఈ సాహసోపేతమైన పారదర్శకమైన చర్య సామాజిక న్యాయం, సమాచార విధాన రూపకల్పన , భారతదేశ సామాజిక వ్యవస్థను బలోపేతం చేయడం వైపు ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది ఇది బిజెపి నిబద్ధత అన్నారు. భారతదేశంలో చివరి సమగ్ర కుల గణనను బ్రిటిష్ ప్రభుత్వం 1931లో నిర్వహించిందని. అప్పటి నుండి, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల డేటా తప్ప, జాతీయ స్థాయిలో అధికారిక కుల గణన జరగలేదన్నారు దశాబ్దాలుగా, ఖచ్చితమైన డేటా లేకపోవడం ఇతర వెనుకబడిన తరగతులు , ఇతర అణగారిన వర్గాలకు సంక్షేమ విధానాలను రూపొందించడం, అమలు చేయడంలో ఆటంకం కలిగించిందన్నారు. 94 సంవత్సరాల తర్వాత ఈ ప్రక్రియను పునరుద్ధరించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం పారదర్శకత నిబద్ధత కు నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ఎన్నో అంశాలు మూలన పెట్టింది కాంగ్రెస్ దశాబ్దాల రాజకీయ అవకాశవాదాన్ని సమాజం బహిర్గత పరచాలని కుల గణన అంశంపై కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేసే ప్రయత్నం చేసిందన్నారు అధికారంలో వున్నపుడు కుల గణన వైపు చూడకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ పదే పదే కుల గణన డిమాండ్‌ను రాజకీయ నినాదంగా ఉపయోగించుకుందని ఎద్దేవాచేశారు, దానిని మ్యానిఫెస్టోలు , ప్రజా ర్యాలీలలో హామీ ఇచ్చింది, అయితే, అధికారంలో ఉన్నప్పుడు, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరంతరం అమలు చేయడంలో విఫలమయ్యాయని విమర్శించారు. 2010లో, యూ పి ఏ హయాంలో, కుల గణనను పరిగణనలోకి తీసుకోవడానికి మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేశారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి, పారదర్శక గణన కాకుండా సర్వేను మాత్రమే నిర్వహించాలని ఎంచుకుని సమాజాన్ని మోసం చేసిందన్నారు సామాజిక ఆర్థిక కుల గణన నుండి వచ్చిన డేటా ఎప్పుడూ పూర్తిగా విడుదల కాలేదన్నారు స్పష్టత , పారదర్శకత లేకపోవడం వల్ల ఈ ఆలోచన దెబ్బతిందన్నారు. కాంగ్రెస్ , దాని కూటమి భాగస్వాములు కుల గణనను కేవలం రాజకీయ సాధనంగా ఉపయోగించుకున్నాయి అనే విషయం అందరు గమనించాలన్నారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం నిజమైన ఉద్దేశ్యంతో ఎప్పుడూ కాంగ్రెస్ పని చేయలేదని ఎస్ ఈసీ సి ని ఉపయోగించలేదని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ సరిగ్గా ఎత్తి చూపారన్నారు. మోడీ ప్రభుత్వం అధికారిక జనాభా గణన కుల గణన తో నిర్మాణాత్మక, పారదర్శక , చట్టబద్ధమైన రీతిలో నిర్వహించబడుతుందని తెలుస్తున్నదన్నారు. ఐక్యత, సంక్షేమం సామాజిక సామరస్యమే బిజెపి విధానం అన్నారు. సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం , సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఖచ్చితమైన డేటా అవసరమని మేము విశ్వసిస్తున్నామన్నారు జాతీయ జనాభా లెక్కల్లో కుల గణనను చేర్చడం ద్వారా విధాన రూపకల్పన , అందరి అభివృద్ధి మాటలలో కాకుండా వాస్తవంలోకి వెళ్లనున్నదన్నారు. ఇది సామాజిక నిర్మాణం కు ఆటంకాలు తొలగిస్తుంది వనరులను, ప్రాతినిధ్యాన్ని నిజంగా అవసరమైన చోట నిర్దేశించడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. విచ్ఛిన్నకర ఆలోచనలతో విభజనను నాటిన కాంగ్రెస్ మాదిరిగా కాకుండా, బిజెపి అందరికీ ఐక్యత, పారదర్శకత, అభివృద్ధి కోసం నిలుస్తుందని. ఆర్థికంగా బలహీన వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా, సామాజిక వైరుధ్యాలకు కారణం కాకుండా లక్షలాది మందికి ప్రయోజనం చేకూర్చడం ద్వారా ఎన్ డి ఏ ప్రభుత్వం ఇప్పటికే సామాజిక న్యాయం పట్ల తన నిబద్ధతను ప్రదర్శించిందన్నారు. కుల గణన నిర్వహించాలనే మోడీ ప్రభుత్వ నిర్ణయం ఒక చారిత్రాత్మక , సాహసోపేతమైన అడుగు, ఇది అణగారిన వర్గాలకు సాధికారత కల్పిస్తుందన్నారు, దేశం యొక్క సామాజిక , ఆర్థిక పునాదులను బలోపేతం చేస్తుందని , కాంగ్రెస్ పార్టీ యొక్క సుదీర్ఘ అవకాశవాదం , నిష్క్రియాత్మక చరిత్రను బహిర్గతం చేస్తుందని. సంకుచిత ప్రయోజనాలకు అతీతంగా పైకి లేచి, దేశ నిర్మాణం యొక్క నిజమైన స్ఫూర్తితో ఈ జాతీయ జన గణన కు మద్దతు ఇవ్వాలని మేము అన్ని రాజకీయ పార్టీలను, వివిధ వర్గాలను మేధావులను కోరుతు నరేంద్ర మోదీ ధన్యవాదములు తెలియచేస్తున్నామన్నారు. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్ కలిసి, మరింత న్యాయమైన , సమగ్ర భారతదేశం వైపు ముందుకు సాగాలని బిజెపి గిద్దలూరు నాయకులు రాముడు యాదవ్ కోరారు.

# కేంద్ర ప్రభుత్వం కులగణన ప్రకటనపై కాంగ్రెస్ సానుకూలం


### - ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 02**

దేశంలో కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వము చేసిన ప్రకటనను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ లో, రాజ్యసభలో, దేశంలోని ప్రతి వేదిక మీద దేశంలో కుల గణన జరగాలని తద్వారానే దేశంలో వెనుకబడిన కులాలకు న్యాయం జరుగుతుందని పోరాటాలు చేసి కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయడం వల్లే ప్రభుత్వం దిగివచ్చి ప్రకటన విడుదల చేసిందని గౌస్ అన్నారు. రాహుల్ గాంధీ ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడుతూ, కులగణన పై పోరాడుతున్నారని , కేంద్రం లక్ష్యపెట్టకపోవడము తో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో ఆయా రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రులు కులగణన చేపట్టడం తో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నేడు జనగణన తో పాటు కులగణన చేపడతామని ప్రకటించిందని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బిజెపి వేసిన ఎత్తుగడలా ఉందని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కులగణన ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియ జేయాలని అన్నారు. దేశం లో ఏయే కులాలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తేలితేనే అణగారిన వర్గాలకు న్యాయం జరుగుతుందని త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు.




# సూపర్ స్టార్ కృష్ణపై పాటలు, రీల్స్, కవితల పోటీ



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మే 02**

సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా పాటలు, రీల్స్, కవితలు,వ్యాసాలు,కథల పోటీని నిర్వహిస్తున్నట్లు సూపర్ స్టార్ కృష్ణ కళాపరిషత్ జాతీయ అధ్యక్షుడు జాలాది మోహన్ తెలిపారు. హీరో క్రష్ణ నటించిన పాటల రీల్స్ , క్రృష్ణ డైలాగ్స్ సీన్లు , కృష్ణ పాటలను గానం చేసిన వీడియోలను, హీరో కృష్ణ జీవితంపై కవితలు,కథలు, వ్యాసాలను వాట్సాప్ ద్వారా పంపాలని కోరారు. ప్రతి విభాగంలో మొదటి బహుమతిగా 20 వేల రూపాయలు,ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, త్రృతీయ బహుమతిగా రూ.10 వేలు, రూ.5 వేలు చొప్పున 5 ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. పోటీలో పాల్గొనే వారు ఈ వాట్సాప్ నెం.6309373962 కి జూన్ 29 తేదీ లోగా పంపాలని తెలిపారు.

# కిషోర్ వికాసం బాలికల సర్వే పై అవగాహన సదస్సు





**దొనకొండలో మే 2 పెన్ పవర్**

మండలంలో కిషోరి వికాసం ప్రోగ్రామ్ చందవరం సచివాలయంలో చందవరం లో అంగన్వాడి 3 కేంద్రాల్లో నిర్వహించడం అయినది మరియు రుద్రసముద్రం గ్రామంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ సుభాషిని ఆధ్వర్యంలో నిర్వహించారు11 నుండి 18 సంవత్సరాల కిషోరి బాలికలకు పరిచయ కార్యక్రమం నిర్వహించడం అయినది. ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ కిషోర్ బాలికల ఎడ్యుకేషన్ గురించి తెలియజేస్తూ డ్రాప్ అవుట్ పిల్లలకు చిన్న వయసులో పెళ్లి చేయకూడదని స్కూల్లో చేర్పించాలని ట్రైనింగ్ ఇవ్వాల్సి వస్తుందని కిషోర్ బాలికలు ఈ మీటింగ్ లో అవగాహన కల్పించడం ద్వారా వారికి మేలు కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ కొండారెడ్డి, డి ఎ మణికంత, అగ్రికల్చర్ నరేంద్ర, ఏఎన్ఎం యశోద రాణి, వివో ఏ సుబ్బలక్ష్మి, ఆశ రాజేశ్వరి, ఏ డబ్ల్యు డబ్ల్యు డి వెంకటలక్ష్మి కిషోర్ బాలికలు తదితరులు పాల్గొన్నారు,

# మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్ ఆధ్వర్యంలో అమరావతి తరలి వెళ్ళిన కూటమి పార్టీల శ్రేణులు

రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి తరలి వెళ్లిన కూటమి పార్టీలనేతలు కార్యకర్తలు.

గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహకారంతో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసిన బోనేని.





**కొమరోలు పెన్ పవర్ మే 2**

అమరావతిలో శుక్రవారం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు మండలం నుంచి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనీని వెంకటేశ్వర్లు యాదవ్ మండల సీనియర్ టిడిపి నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు కార్యకర్తలు ప్రత్యేక వాహనాలలో అమరావతికి తరలి వెళ్లారు. రాష్ట్ర రాజధాని పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ హాజరుకానున్నారని ,అందువల్ల రాష్ట్ర నలుమూలల నుంచి తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు ,అభిమానులు భారీగా తరలిరావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. ఆ మేరకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు అమరావతి వెళ్లేందుకు ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేశారు. కాగా కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, కొమరోలు మండల టిడిపి సీనియర్ నాయకులు సంజీవరెడ్డి కొమరోలు మండలంలోని కూటమి పార్టీ నేతలు కార్యకర్తలు సమాయత్తం చేసి ,వారికి అవసరమైన ఏర్పాట్లను చేయించి ప్రత్యేక వాహనాలలో వారిని శుక్రవారం ఉదయం అమరావతికి తరలించుకు వెళ్లారు. ఆ సందర్భంగా కొమరోలు మండలంలోని అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన కూటమి పార్టీలు నేతలు, కార్యకర్తలు పార్టీ కండువాలను ధరించి శుక్రవారం ఉదయం కొమరోలు లోని ఆర్టీసీ బస్టాండు వద్దకు చేరి టిడిపి నేతలు ఏర్పాటుచేసిన ప్రత్యేక వాహనాలలో అమరావతికి బయలుదేరి వెళ్లారు .ఆ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ,భారత ప్రధాని నరేంద్ర మోడీకి అనుకూలమైన నినాదాలు చేశారు. అమరావతి లో జరిగే ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు హాజరు కాలేకపోయినా కూటమి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు తమ ఇళ్ళలోని టీవీల ద్వారా ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల ప్రసంగాలను వీక్షించి తరించి పోయారు.

## ఆది శంఖరస్వామి జీవితం అందరికి ఆదర్శం



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ మే 2**

జగద్గురువు ఆది మంఖరస్వామి ప్రపంచశాంతి కోసం కృషి చేసారని,ఆది శంఖర స్వామి జీవితం నేటి తరానికి ఆదర్శమని బ్రాహ్మణ పెద్దలు అన్నారు.శుక్రవారం యర్రగొండపాలెం బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో జగద్గురువు ఆది శంకరుల స్వామి వారి జయంతి వేడుకలు స్థానిక శివాలయం లో ఘనంగా జరిగాయి. ముందుగా అర్చకులు రెంటచింతల శ్రీ రామ చంద్రమూర్తి,పసుమాముల మృత్యుంజయ శాస్త్రి,దేవులపల్లి మంజునాథ్ ఆధ్వర్యంలో గణపతి పూజ , పుణ్యా :వాచనం మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, నిర్వహించారు. ఆదిశంకరుల స్వామి పటం తో ఆలయ ప్రదక్షిణ చేశారు,సనాతన ధర్మ పరిరక్షణ కొరకు కృషి చేశారని, భారత దేశం మొత్తం పాదయాత్ర చేసి లోక కల్యాణం కోసం త్రికరణ శుద్ధిగా తన జీవితాన్ని అంకితం చేశారని బ్రాహ్మణ పెద్దలు అన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు అయ్యలరాజు యోగేశ్వరరావు, విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్ తాళ్లపల్లి ప్రసాద్ రావు,శ్రీనివాస రావు,బ్రాహ్మణ సంఘం నాయకులు చక్కిలం నాగరాజు, తాళ్లపల్లి కల్యాణ చక్రవర్తి నానా.నాగేశ్వరరావు, గోపాలుని చిన్న చెన్న కేశవరావు,ప్రసాద్,హనుమంతరావు, గోపాలుని పాలుట్ల శ్రీనివాసులు కేశవ తదితరులు పాల్గొన్నారు.

## మే 1వ తేదీ నుంచి కొమరోలు మండలంలో సెక్షన్ 30 యాక్ట్ అమలు

ముందస్తు అనుమతులు లేకుండా ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు ఏర్పాటు చేయడం నిషేధం.

పోలీసువారి నిబంధనలను ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు.

కొమరోలు ఎస్సై నాగరాజు



**కొమరోలు పెన్ పవర్ మే 2**

జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు కొమరోలు మండలంలో మే 1వ తేదీ నుంచి సెక్షన్ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉన్నదని కొమరోలు ఎస్సై జె నాగరాజు తెలిపారు. అందువల్ల ప్రజలు ఎలాంటి ర్యాలీలు చేయటం, నిరసన కార్యక్రమాలు చేపట్టడం, బహిరంగ సభ ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. ఏవైనా ర్యాలీలు, నిరసన, బహిరంగ సభలు ఏర్పాటు చేసుకోదలచిన వారు ముందస్తుగా పోలీసు అధికారులతో అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు .అలా కాకుండా పోలీసు వారి నిబంధనలను ఉల్లంఘించి వ్యవహరించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్ఐ నాగరాజు హెచ్చరించారు.

## అమరావతి పునఃప్రారంభ సభ ఘన విజయం

గిద్దలూరు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు

ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మే 2**

దేశ ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిలో నిర్వహించబడిన పునఃప్రారంభ సభ అఖండ విజయవంతంగా ముగిసిందని . ఈ మహా సభలో గిద్దలూరు నియోజకవర్గానికి చెందిన కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనడం గర్వకారణమని శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా సభ విజయవంతానికి సహకరించిన, మద్దతు తెలిపిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకి, అభిమానికీ శాసన సభ్యులు అశోక్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



## హైదరాబాదు ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మానసిక రోగికి పెన్షన్ పంపిణీ

అనారోగ్యంతో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొమరోలు మండలం పుల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన వికలాంగుడైన భూపాల్ రెడ్డి.

గత మూడు నెలలుగా పెన్షన్ పొందలేకపోతున్న భూపాల్ రెడ్డి.

హైదరాబాద్ వెళ్లి భూపాల్ రెడ్డికి మూడు నెలల పెన్షన్ అందజేసిన పుల్లారెడ్డి పల్లె పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి.

జయలక్ష్మిని అభినందించిన కొమరోలు ఎంపీడీవో



**కొమరోలు పెన్ పవర్ మే 2**

అనారోగ్యానికి గురై గత మూడు మాసాలుగా హైదరాబాద్ లోని ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కొమరోలు మండలం పుల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మానసిక వికలాంగుడైన భూపాల్ రెడ్డికి పుల్లారెడ్డి పల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి జయలక్ష్మి హైదరాబాద్ వెళ్లి భూపాల్ రెడ్డికి మూడు నెలలకు సంబంధించిన పెన్షన్ 18 వేల రూపాయలు పంపిణీ చేశారు. కొమరోలు మండలం పుల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన భూపాల్ రెడ్డి మానసిక వికలాంగునిగా ప్రతినెల ప్రభుత్వం మంజూరు చేస్తున్న వికలాంగ పెన్షన్ 6000 రూపాయలు చొప్పున పొందుతున్నాడు .అయితే ఆయన అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు భూపాల్ రెడ్డిని గత మూడు మాసాల క్రితం హైదరాబాదులోని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించారు .అప్పటి నుంచి ఆయన ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్నాడు . దీనితో గత మార్చి ,ఏప్రిల్ మాసాలకు సంబంధించిన సామాజిక పెన్షన్ను భూపాల్ రెడ్డి పొందలేక పోయాడు. వరుసగా మూడు మాసాల పాటు పెన్షన్ పొందని లబ్ధిదారుల పెన్షన్ను ప్రభుత్వం రద్దు చేస్తుంది .ప్రభుత్వ నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి గురువారం తనకు కేటాయించిన పెన్షన్లను పంపిణీ చేసి ఆరోజు రాత్రి బయలుదేరి శుక్రవారం ఉదయం హైదరాబాద్ చేరింది. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భూపాల్ రెడ్డికి మూడు మాసాలకు సంబంధించిన 18 వేల రూపాయలను భూపాల్ రెడ్డికి అందజేసింది .ఆ మేరకు భూపాల్ రెడ్డితో పాటు ఆయన కుటుంబ సభ్యులు జయలక్ష్మికి ధన్యవాదాలు తెలిపారు. కాగా తన పరిధిలోని పెన్షన్ దారులలో ఒకరైన భూపాల్ రెడ్డి హైదరాబాదులో ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని, గత మూడు మాసాలుగా అతడు పెన్షన్ పొందలేకపోయాడని తెలుసుకున్న జయలక్ష్మి భూపాల్ రెడ్డికి పెన్షన్ రద్దు కాకూడదనే మానవతా దృక్పథంతో హైదరాబాద్ వెళ్లి మానసిక వికలాంగుడైన భూపాల్ రెడ్డికి పెన్షన్ అందజేయడం అభినందనీయం అంటూ కొమరోలు ఎంపీడీవో మస్తాన్వలి పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి అభినందించారు.

## కాటూరి వారి పాలెం లో రోడ్డుకు మరమ్మత్తులు

### కమిషనర్ కు కాలనీవాసుల కృతజ్ఞతలు



**పొదిలి, పెన్ పవర్, మే 2**

పొదిలి పట్టణ శివారులోని కాటూరి వారి పాలెం గ్రామంలో శుక్రవారం నాడు మునిసిపల్ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు ఆ గ్రామంలో గల నాయి బ్రాహ్మణ కాలనీకి వెళ్లే దారి ఇరువైపులా పిచ్చి చెట్లు విపరీతంగా పెరగడంతో అక్కడి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది అంతేగాక రాత్రి వేళల్లో అక్కడి రోడ్డులో విష సర్పాలు సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న కమిషనర్ నారాయణరెడ్డి నాయి బ్రాహ్మణ కాలనీకి వెళ్లే దారిని పరిశీలించి, రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను తొలగించడంతోపాటు, రోడ్డుకు మరమ్మతులు చేయించారు దీంతో అక్కడి కాలనీవాసులు కమిషనర్ నారాయణరెడ్డి కి తమ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, మునిసిపల్ ఏఈ శంకర్ నాయక్, నాయకులు కాటూరి వెంకట నారాయణ ప్రతాప్, కాటూరి హనుమంతరావు, పో పోరి నరేష్ బాబు, ఆవులూరి నారాయణ, జి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## జన గణన, కుల గణనను కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుంది

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సైదా వెల్లడి



**పొదిలి, పెన్ పవర్, మే 2**

కేంద్రంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం జనగణన, కులగనలను అనుమతిస్తూ తీర్మా నించడాన్ని కాంగ్రెస్ పార్టీ స్వాగతిస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా చెప్పారు శుక్రవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తరఫున రాహుల్ గాంధీ గత 11 సంవత్సరాలుగా జన గణ తో పాటు కులగనలను కూడా చేపట్టాలని మోదీ ప్రభుత్వాన్ని పలు పర్యాయాలు రాజ్యసభలో, లోక్ సభలో ప్రశ్నించి, ఒత్తిడి తెచ్చినప్పటికీ మిన్నకుండిన నరేంద్ర మోడీ సర్కార్ ప్రస్తుతం పహల్గాం సంఘటన వల్ల పాకిస్తాన్ కు గట్టిగా బుద్ధి చెప్పాల్సిన తరుణంలో ఇటువంటి ప్రకటనలు చేయడం దేశ ప్రజల దృష్టిని మళ్లించడమేనని సైదా ఆక్షేపించారు ఆరు మాసాల్లో జరగనున్న బీహార్, ఉత్తరప్రదేశ్ ఎన్నికల దృష్ట్యా రాజకీయ అవసరాల కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న రాజకీయ ఎత్తుగడ గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సైదా విమర్శించారు ఏది ఏమైనప్పటికీ ఆలస్యంగా నైనా మోడీ ప్రభుత్వం జన గణన, కుల గణనలకు సానుకూలంగా స్పందించడాన్ని స్వాగతిస్తున్నామని సైదా చెప్పారు.

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**వేటపాలెం,పెన్ పవర్,మే 02**

వేటపాలెం మండల చల్లారెడ్డి పాలెం పంచాయితీ పరిధిలోని వివేకానంద కాలనీలో పేకాట స్థావరం పై పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.4,800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు వివరించారు.



# కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

## బాలికా సంఘాల ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

## జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కార్యక్రమాల నిర్వహణ చేపట్టాలి





**పుల్లల చెరువు పెన్ పవర్ మే 2**

కిశోరి వికాసం-2 కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని, ఉజ్వల, ఆరోగ్యకరమైన, సాధికారిత దిశగా ఆమె వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూత నిద్దామని అంగన్వాడీ కార్యకర్త సుజాత అన్నారు. శుక్రవారం మటుకుల సచివాలయంలో కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని నిర్వహించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు మాట్లాడుతూ, కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా సమగ్రాభివృద్ధి సొంతం చేసుకొనేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభమైందని, 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబనను మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యమని ఆమె అన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటు చేసి అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకొనేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్‌క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా వుండేలా అవగాహన కల్పించనున్నట్టు తెలిపారు.

**సరైన విజ్ఞానం అందించాలి...:** కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరముందని అంగన్వాడీ కార్యకర్త సుజాత అన్నారు. మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు, ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని, వీటిని అరికట్టేందుకు సరైన అవగాహనతో సమిష్టి కృషి అవసరమన్నారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి వున్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ట భాగస్వామ్యం ఉండాలన్నారు. డ్రాప్ అవుట్స్ తిరిగి చదువుకొనేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై ఎయన్ఎమ్ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కిశోరి బాలికలు పాల్గొన్నారు.

## అమరావతి సభకు భారీగా తరలిన మండల నేతలు, కార్యకర్తలు

**బస్సులకు జెండా ఊపి ప్రారంభించిన డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 2**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో జరిగే ప్రధాని మోదీ బహిరంగసభకు చంద్రశేఖరపురం మండలం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వెళ్లారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి బయలుదేరిన బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అమరావతి పనుల పునః ప్రారంభ కార్యక్రమానికి మండలం నుండి అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రయాణమయ్యారు. మండల పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ప్రజలను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ బస్సులను, కార్లను వాహనాలను సిద్ధం చేసి అమరావతికి పంపించారు. ఎండలు తీవ్రత దృష్ట్యా వాటర్, మజ్జిగ భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరపురం సర్పంచ్ శ్రీరామ్ పద్మావతి, మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, యన్. సి మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, అట్లూరి రామకృష్ణంరాజు, మన్నేపల్లి శ్రీనివాసులు, చెరుకుపల్లి వెంకటరెడ్డి, కోనంగి వెంకట కొండయ్య, పునుగుపాటి రవికుమార్, లక్ష్మీదేవి, మన్నేపల్లి కార్తీక్, చావా చంద్రశేఖర్, చావా సుబ్బయ్య టిడిపి నాయకులు బిజెపి నాయకులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ముత్యాల యశ్వితరెడ్డికి మాస్టర్ ఆఫ్ సైన్స్ నందు గ్రాడ్యుయేట్ అవార్డు

**అభినందించిన పలువురు ప్రముఖులు గ్రామస్తులు**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మే 2**

చంద్రశేఖరపురం మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామ పంచాయితీ సర్పంచ్, ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ సీపీ ప్రధానకార్యదర్శి ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతుల కుమార్తె ముత్యాల యశ్వితరెడ్డికి లండన్ క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్ ఆఫ్ సైన్సు నందు గ్రాడ్యుయేట్ అవార్డు అందజేశారు. ఈ సంద ర్భంగా లండన్ విశ్వవిద్యాలయం ఆవరణలో గ్రాడ్యుయేట్ ప్రధానోత్సవం సందర్భంగా ముత్యాల భారతి నారాయణరెడ్డి దంపతుల సమక్షంలో ముత్యాల యశ్వితరెడ్డి మాస్టర్ ఆఫ్ సైన్సు పట్టాను విశ్వవిద్యాలయం ప్రముఖులచే అందుకున్నారు. ఈ సందర్భంగా విదేశాల్లో ఉన్నతవిద్యను అభ్యసించి ప్రఖ్యాత లండన్ క్వీన్ మేరీ విశ్వవిద్యాలయం వారిచే గ్రాడ్యుయేట్ పట్టా పొందిన ముత్యాల యశ్వితరెడ్డికి అదేవిధంగా సర్పంచ్ ముత్యాల భారతినారాయణరెడ్డి దంపతులకు మండలానికి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు, అభిమానులు, అయ్యలూరివారిపల్లె గ్రామస్థులు ప్రత్యేక అభినందనలు తెలిపి ముత్యాల యశ్వితరెడ్డి మరింత ఉన్నత చదువులు చదివి మంచి పేరు సంపాదించాలని అన్నారు.

## ప్రధాని సభకు తరలి వెళ్లిన బిజెపి నాయకులు

**పొదిలి, పెన్ పవర్, మే 2**

అమరావతి పునర్నిర్మాణ శంకుస్థాపనకు శుక్రవారం నాడు వస్తున్న భారత ప్రధాని నరేంద్ర మోడీ సభకు పొదిలి నుండి బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు జిల్లా బిజెపి అధికార ప్రతినిధి, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత బెల్లంకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు, రక్షణ, రైల్వే మరియు పారిశ్రామిక మౌలిక రంగా ప్రాజెక్టుల శంకుస్థాపన మరియు జాతికి అంకితం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ అమరావతికి వస్తుండటం ఎంతైనా సంతోషదాయకమన్నారు ప్రస్తుతం పహల్గాం సంఘటనతో దేశ దౌత్య విషయాల్లో క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా సమయం కేటాయించి అమరావతి రాజధాని పునర్నిర్మారానికి ప్రధాని నరేంద్ర మోడీ రావడం ఆయన గొప్పతనానికి ప్రత్యక్ష నిదర్శనం అన్నారు అమరావతి సభకు ప్రత్యేక వాహనంలో తరలి వెళ్ళిన వారిలో బెల్లంకొండ విజయలక్ష్మి తో పాటు బిజెపి నాయకులు నాగేశ్వరరావు, ఎం శ్రీనివాసులు, టి నారాయణరెడ్డి, అమరేశ్వరరావు, పొదిలి పట్టణ శాఖ బిజెపి అధ్యక్షులు యుద్ధ మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కాకర్ల సాయి తదితరులు ఉన్నారు.



## 3వ తేదీన కసినేపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**కాకినాడ ఎస్ బి సి వారి సహకారంతో కసినేపల్లె ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం .**

**వైద్య శిబిరంలో పాల్గొన్న నెల్లూరు, హైదరాబాదు ,కొమరోలు వైద్యులు.**

**అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ -రోగులకు ఉచిత ఆటో సౌకర్యం .**

**ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య.**



**కొమరోలు పెన్ పవర్ మే 2**

కొమరోలు మండలం కసినేపల్లె గ్రామంలో ఈనెల మూడవ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లుగా ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షులు డాక్టర్ బిజ్జం చిన్న నరసయ్య తెలిపారు. కాకినాడ ఎస్ బి సి సహకారంతో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్ ఫార్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో కసినేపల్లి గ్రామంలో ఉచితంగా వైద్య శిబిరం శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించనున్నట్లుగా ఆయన తెలిపారు. వైద్య శిబిరంలో నెల్లూరు బి ఎస్ ఆర్ జనరల్ హాస్పిటల్ వైద్యులు కే కమలేశ్వర్ (ఎండిఎస్), హైదరాబాదు యశోద హాస్పిటల్ డిఎం పి జ్యోత్స్న (ఎంబిబిఎస్) కొమరోలు కు చెందిన డాక్టర్ బి సలోమి (ఎంబిబిఎస్) తోపాటు గుండె ,దంత వైద్య నిపుణులు పాల్గొననున్నారని ఆయన తెలిపారు. బీపీ, షుగర్, థైరాయిడ్, గుండెకు సంబంధించిన వ్యాధులు, మలేరియా ,టైఫాయిడ్ ,చికెన్ గునియా, విష జ్వరాలు, మైగ్రేన్ తలనొప్పి, ఫిట్స్, పక్షవాతం, నరాల బలహీనత ,కీళ్లవాతం, కీళ్ల నొప్పులు, కీళ్ల కండరాలకు, కామెర్లు, గ్యాస్ ట్రబుల్ ,లివర్, ఆయాసం, ఉబ్బసం, ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేయనున్నట్లుగా ఆయన తెలిపారు .రోగులకు ఉచిత ఆటో సౌకర్యం కల్పించినట్లుగా ఆయన చెప్పారు .కావున కొమరోలు మండలంలోని ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నరసయ్య కోరారు.

## హోరాహోరిగా కొనసాగుతున్న రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలు...





**చీరాల,పెన్ పవర్,మే 02**

కావూరి పవన్ కుమార్ జ్ఞాపకార్థం చీరాల ఎన్ ఆర్ %ఇ%ఎం పి స్కూల్ లో నూతలపాటి దేవదాస్ నల్లమల జిల్లా కోఆర్డినేటర్ మరియు నూతలపాటి విజయ్ కుమార్ ల ఆధ్వర్యంలో ఫ్లడ్ లైట్స్ వెలుగు ల మధ్యలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ టోర్నమెంట్స్ హోరాహోరిగా ప్రారంమైయ్యాయి, ఈ పోటీల్లో రాష్ట్ర నలుమూలల నుంచి ఫుట్బాల్ క్రీడాకారులు సుమారు 20 జట్లు పాల్గొన్నట్లు, ఈ టోర్నమెంట్స్ మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ నూతలపాటి దేవదాస్, నూతలపాటి విజయ్ కుమార్ లు తెలిపారు. రాష్ట్ర నలుమూలాల నుంచి విచ్చేసిన ఫుట్బాల్ క్రీడాకారులకు భోజన వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

## తీగలేరుతోనే నీటి సమస్యకు పరిష్కారం...

**పుల్లల చెరువు పెన్ పవర్ మే 2**



పుల్లల చెరువు మండలం సుద్దకురవ తాండాలో టీ5 కాలువను చిన్న కండ్లేరులో కలిసేలా కూటమి ప్రభుత్వం పనులు చేపట్టాలని తీగలేరు సాధన సమితి సభ్యులు కోర్లకుంట జానకీ రఘు, గురునాధం ఆద్వర్యంలో పోస్ట్ కార్డులు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుద్దకురవ తండా సర్పంచి వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని అత్యంత వెనుకబడిన ప్రాంతం పుల్లలచెరువు. తీగలేరు కాలవను పుల్లల చెరువులో ఉన్న చిన్న కండ్లేరు చెరువు వరకు విస్తరించి, నిధులు విడుదల చేసి పనులు చేపట్టాలని, సాగు, త్రాగునీరు కోసం కరువు కోరలు నుండి మండల ప్రజలను విముక్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రైతులంతా కలిసి ప్రభుత్వానికి పోస్ట్ కార్డు ఉద్యమం ద్వారా, సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రకాశం జిల్లా పుల్లలచెరువు లో తాగు, సాగునీరు లేక పూర్తిగా వెనుకబడి పోయిందన్నారు. ప్రాజెక్టు నుంచి వస్తున్న టి5 ఛానల్ యర్రగొండపాలెం వరకు వచ్చి ఆగిపోయిన నేపథ్యంలో దానిని పుల్లలచెరువు మండలం చిన్న కండ్లేరు వరకు పొడిగించాలని అనేక ఆందోళనలు జరిగాయని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న టీడీపీ పార్టీ లోకేష్ చొరవతో అధికారులు మండలంలో సర్వే జరపి నివేదికను ప్రభుత్వానికి సమర్పించారని ఆయన అన్నారు. ఆ నివేదిక ప్రకారం పుల్లల చెరువు మండలంలో ఉన్న చిన్న కండ్లేరుకు పూర్తి చెయ్యాలని అన్నారు. గత ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా ఈ అంశాన్ని పట్టించుకున్న నాథుడు లేడని ఆయన విమర్శించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి ఎరీక్షన్ బాబు చిన్న కాండ్లేరుకు అవసరమైన నిధులను సేకరించి పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆయన కోరారు. రైతులు ఉద్యమించి సాధించుకోకపోతే పూర్తిగా ఎడారిగా మారి ప్రమాదం ఉందన్నారు. చిన్న కండ్లేరు సాధించేవరకు ఉద్యమాల ఆపమని ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు కొర్లగుంట జానకి రఘు, కుందూరి కొటి రెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బాణావత్ హనుమా నాయక్, మాజీ ఎంపీటీసీ బాణావత్ తాగూర్ నాయక్, శ్రీను నాయక్, హనుమంతరావు నాయక్, దర్మా నాయక్, జీబ్రా నాయక్, బాలు నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, పాల్గొన్నారు.

## అమరావతి పున:ప్రారంభ వేడుకకు వెళ్లే బస్సుల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**చీరాల,పెన్ పవర్,మే 02**

అమరావతిలో జరిగే ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యే సభను విజయవంతం చేయడానికి చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య ఆధ్వర్యంలో 6000 మంది ప్రజలు బస్సుల్లో తరలివెళ్లారు. శుక్రవారం ఎమ్మెల్యే ఆ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ప్రజలకు గర్వకారణమైన ముఖ్యమైన రోజు అని, అమరావతి కలల రాజధానిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్ ఏం సి చైర్మన్ కౌతరపు జనార్ధన్ మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు మరియు అధికారులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రధాన మంత్రికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు







**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 02:**
అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభించి తిరుగు ప్రయాణమైన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. అమరావతిలో రాజధాని నిర్మాణ పనులు పునః ప్రారంభం కార్యక్రమం ముగించుకుని శుక్రవారం సాయంత్రం భారత ప్రధానమంత్రి అమరావతి నుంచి హెలికాప్టర్లో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి సాయంత్రం 06:07 గంటలకు చేరుకున్నారు. పార్టీ నాయకులు, అధికారులతో ముచ్చటించిన అనంతరం సాయంత్రం 06:44 గంటలకు భారత ప్రధాని ప్రత్యేక విమానంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుండి న్యూఢిల్లీకి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి ప్రజా ప్రతినిధులు, రాజకీయ ప్రముఖులు, అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు, హోంమంత్రి వంగలపూడి అనిత, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర కార్మిక, ఫ్యాక్టరీలు, బాయిలర్స్, బీమా వైద్యసేవలు శాఖ, కృష్ణా జిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ పార్లమెంట్ సభ్యులు ఆర్ కృష్ణయ్య, బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసినేని శివనాథ్ (చిన్ని), బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్ తెన్నేటి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ప్రభుత్వ విప్ గన్నవరం నియోజకవర్గం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, ఎమ్మెల్సీ పి హరి ప్రసాద్, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి అనంత రాము, పోలీసు జైల్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ డిజి అంజనీ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణాజిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, బిజెపి జిల్లా ప్రెసిడెంట్ పీక్కి నాగేంద్ర, బిజెపి మాజీ విస్తారక్ పొనంగి సంతోష్ పవన్, కొవ్వూరు అసెంబ్లీ బిజెపి కన్వీనర్ మాట్లా వీరాంజనేయులు, బిజెపి సీనియర్ కార్యకర్త పెనుమాక శేషగిరిరావు, పశ్చిమగోదావరి బిజెపి జిల్లా ప్రెసిడెంట్ ఐ శ్రీదేవి, పశ్చిమగోదావరి జిల్లా జనరల్ సెక్రెటరీ పులపర్తి వెంకటేశ్వరరావు, పశ్చిమగోదావరి జిల్లా బిజెపి జనరల్ సెక్రెటరీలు అల్లూరి సాయి దుర్గరాజు, కోమటి రవికుమార్, జిల్లా ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ కిషోర్, బిజెపి జిల్లా జనరల్ సెక్రటరీలు నగరపాటి వెంకట సత్యనారాయణ, కోటప్రోలు నాగ వెంకట కృష్ణారావు, నడపన ధన భాస్కరరావు, కట్ట సత్యనారాయణ ప్రధానమంత్రికి ఘనంగా వీడ్కోలు పలికారు. భారత ప్రధానమంత్రికి వీడ్కోలు పలికిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోడ్డు మార్గాన ఉండవల్లిలోని తన నివాసానికి బయలుదేరి వెళ్లారు.

పెన్ పవర్
గుంటూరు | బాపట్ల | పల్నాడు

## అమరావతి పున:నిర్మాణం.. నవ్యాంధ్ర ప్రగతికి

# దోహదపడే సరికొత్త ప్రయాణం

*ఆంధ్రమాత గర్వించేలా, భరతమాత మురిసేలా జోరుగా ప్రజా రాజధాని నిర్మాణం : ప్రత్తిపాటి. నవ్యాంధ్రకు తలమానికంగా, ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, అంకురాలతో రాష్ట్ర యువత భవితను తీర్చిదిద్దేలా అమరావతిని నిలపాలన్నదే కూటమిప్రభుత్వ సత్సంకల్పం. : ప్రత్తిపాటి.*



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 02**
రాష్ట్రానికే తలమానికమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభ ఘట్టం, తెలుగు ప్రజలకు కనివినీ ఎరుగని గొప్ప సంబరంగా నిలిచింది. నేడు మోదీ ప్రారంభించే పున:నిర్మాణం.. నవ్యాంధ్ర ప్రగతికి ఎంతగానో దోహదపడే సరికొత్త ప్రయాణం కానుంది. రాజధానిలో నిన్నటి నుంచి ప్రారంభమైన పనులు జోరు.. రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు, పెట్టుబడుల జోరును పెంచుతుందనే చెప్పాలి. ఆంధ్రమాత గర్వించేలా, భరతమాత పులకించేలా ప్రజారాజధాని నిర్మాణం జోరుగా సాగనుంది. గత పాలకుల దుష్ట, స్వార్థ రాజకీయాలకు బలైన అమరావతి కూటమిప్రభుత్వ రాకతో బతికి బంగారు బాటపట్టింది. గత పాలకుల దుష్ట, స్వార్థ రాజకీయాలకు బలైన ప్రజా రాజధాని అమరావతి కూటమిప్రభుత్వ రాకతో ఊపిరి పీల్చుకొని, బతికి బంగారు బాటపట్టింది. శ్మశానమని, ఎడారని, కేవలం ఒక వర్గానికే పరిమితమని వైసీపీ ప్రభుత్వం అమరావతిపై చిమ్మిన విద్వేషం. నిర్మాణపనుల్లో చేసిన విధ్వంసం అంతా ఇంతాకాదు. వైసీపీ దొంగలు చివరకు నిర్మాణసామగ్రిని, రోడ్లను కూడా తవ్వేసి అమ్ముకునేంతలా దిగజారారు. చంద్రబాబు ప్రారంభించిన అమరావతి పనులు కొనసాగిస్తే, తనకు ఒరిగేదేమీ ఉండదనే సంకుచిత బుద్ధితో జగన్మోహన్ రెడ్డి మూడుముక్కలాట ఆడి, ప్రజల మధ్య ప్రాంతీయ విద్వేషాలు రేపి, పబ్బం గడుపుకునే ప్రయత్నం చేశాడు. చంద్రబాబు పిలుపుతో రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతుల్ని నిర్దాక్షణ్యంగా హింసించాడు. ఆడబిడ్డలనే కనికరం లేకుండా రాజధాని మహిళల మానాభి మానాల్ని మంటగలిపి, తన పేటీఎమ్ బ్యాచ్ తో సామాజిక మాధ్యమాల్లో వారిపై విషప్రచారం చేయించాడు. జగన్ దౌర్జన్యాలు, దాష్టీకాలు, దమనకాండను తట్టుకొని మొక్కవోని దీక్షతో 1631రోజుల పాటు రైతులు, మహిళలు చేసిన పోరాటం దేశానికే స్ఫూర్తిదాయకంగా నిలిచింది. నిద్రాహారాలు లేకుండా ఆనాడు రైతులు, మహిళలు చేసిన పోరాటం వల్లే, అమరావతి పున:నిర్మాణ వేడుకకు సిద్ధమైంది. ప్రధాని మోదీ సాక్షిగా జరిగే రాజధాని బహిరంగసభ అమరావతి రైతుల ఆనందభాష్పాలు, భావోద్వేగాలతో పులకించింది. అమరావతిని ఎడారి.. శ్మశానమన్నవారు సిగ్గుతో తలలు దించుకొని రాజధానిలో తిరగడాన్ని అందరూ చూస్తారు. రూ.49వేలకోట్ల రాజధాని నిర్మాణ పనులకు అమరావతి సభ వేదికగా నిలవడం నిజంగా ప్రజలు గర్వించాల్సిన క్షణం. అదే వేదిక పైనుంచి ప్రధాని మోదీ రాష్ట్రవ్యాప్తంగా వివిధ అభివృద్ధి పనుల ప్రారంభంతో పాటు, శ్రీకారం చుట్టడం ఆనందించాల్సిన విషయం. ఇప్పటికే కేంద్రం అమరావతి నిర్మాణానికి ప్రపంచబ్యాంక్, ఏడీబీలతో సంప్రదించి రూ.15వేలకోట్ల రుణం మంజూరు చేయించింది. హడ్కోద్వారా మరో రూ.11వేల కోట్లు అందేలా చేసింది. ఆ నిధులతో కూటమిప్రభుత్వం ముఖ్యమైన పనుల్ని పరుగులు పెట్టించనుంది. నేడు మోదీ ప్రారంభించే పనులతో పాటు, భవిష్యత్ లో జరగాల్సిన పనులన్నీ త్వరగా పూర్తై, కూటమిప్రభుత్వం అనుకున్నట్టుగా మూడేళ్లలో రాజధాని రూపురేఖలు ఒకకొలిక్కి రావాలన్నదే ప్రజలందరి ఆకాంక్ష. రాజధాని లేని రాష్ట్రమని ఎగతాళిచేసిన వారి నోళ్లు మూతపడేలా, ప్రతి ఆంధ్రుడు నా రాజధాని అమరావతి అని గర్వంగా చెప్పుకునేలా చంద్రబాబు ప్రభుత్వం అమరావతి నిర్మాణాన్ని పరుగులు పెట్టించనుంది. నవ్యాంధ్రకు తలమానికంగా, ప్రపంచ స్థాయి ఆవిష్కరణలు, అంకురాలకు నిలయంగా రాష్ట్ర యువత భవితను తీర్చిదిద్దే గొప్ప కేంద్రంగా అమరావతిని నిలపాలన్నదే కూటమిప్రభుత్వ సత్సంకల్పం. ప్రజల ఆదరాభిమానాలు, దేవుని అనుగ్రహంతో అనుకున్న విధంగా అమరావతి నిర్మాణంపూర్తి కావాలి. ఆ ప్రాంతంలోనే అమరావతిని ఎడారని, శ్మశానమని, భ్రమరావతని పిచ్చిప్రేలాపనలు పేలిన వారు, సిగ్గుతో తలలు దించుకొని నడవడాన్ని ప్రజలందరూ చూడాలి. అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో

# ఇది కేవలం రాజధాని పునఃనిర్మాణం మాత్రమే కాదు ఆంధ్రుల కలల పునరావిష్కరణ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 2:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు బాపట్ల నియోజకవర్గం నుండి బస్సులను జెండా ఊపి ప్రారంభించిన బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అనంతరం పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన భోజనాలని బస్సులలోకి తానే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ 2024లో కూటమి ప్రభుత్వం రాకతో చీకట్లు పోయి వెలుగులు వచ్చాయి, నమ్మి ఇచ్చిన భూమి సద్వినియోగం అవుతోంది. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుతోంది. ఇప్పటివరకు రాజధాని లేని మనకు ప్రపంచ స్థాయి నగరం సిద్ధం అవుతోంది. ఇక మీద ఆంధ్రులు గర్వంగా, సగర్వంగా గుండెల మీద చేయి వేసుకుని మా రాజధాని అమరావతి అని చెప్పుకునే రోజు వచ్చిందని అన్నారు. నవయుగ ఆంధ్రప్రదేశ్‌కు నవ శకానికి నాంది పలుకుతూ, అమరావతి మరోసారి వెలుగులోకి వస్తోందని అన్నారు. కూటమి పాలనలో ఆంధ్రుల ఆత్మాభిమానానికి ప్రతీకగా, అభివృద్ధి కాంక్షలకు మార్గదర్శకంగా అమరావతి మళ్లీ శక్తిని సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ గిరి సంకల్పం తో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నాయకత్వంలో, అమరావతి గ్లోబల్ సిటీగా అవతరించి,దేశానికే తలమానికంగా తళుక్కుమంటూ ముందుకు సాగుతోంది అనడం లో ఎటువంటి సందేహం లేదు అని అన్నారు ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుంటూ, అభివృద్ధి శంఖనాదానికి మేమూ తోడుగా నిలుస్తాంమని అన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల కలలను సాకారం చేయడానికి నేడు అమరావతి పనుల పునః ప్రారంభానికి విచ్చేయుచున్న ప్రధాని నరేంద్ర మోడీ కి హార్దిక స్వాగతం తెలియచేస్తున్నామని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మర్రి రాజశేఖర్





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 02**
పట్టణము లోని రజక కాలనీలో వేంచేసియున్న శ్రీ ఈశాన్య ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థాన దశమ వార్షిక మహోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజల ప్రత్యేక ఆహ్వానంపై స్వామివారిని దర్శించుకొని,విశేష పూజలు జరిపి తీర్థ ప్రసాదములు స్వీకరించిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ కార్యక్రమములో వారి వెంట యర్రం శ్రీనివాస రెడ్డి , దండు కృష్ణారెడ్డి , నగరికంటి శ్రీకాంత్ , తియ్యగూర ఈశ్వర్ రెడ్డి, తియ్యగూర నరేంద్ర రెడ్డి, ఒంటిపులి వెంకట్ తదితరులున్నారు.

# భూసార పరీక్ష మట్టి నమూనా స్వీకరణ





**త్రిపురాంతకం పెన్ పవర్ మే 02**

త్రిపురాంతకం మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "భూసార పరీక్ష-మట్టి నమూనా సేకరణ" కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీమతి కె.నీరజ గారు మాట్లాడుతూ మట్టి నమూనా పరీక్షల యొక్క ఆవశ్యకత గురించి తెలియచేశారు. "సాయిల్ హెల్త్ కార్డ్" ఫలితాల ఆధారంగా రైతులు తమ పొలాలలోని స్థూల మరియు సూక్ష్మ పోషక విలువల తో పాటుగా సేంద్రీయ కార్బనం ఎంత మోతాదులో ఉన్నాయో, ఎంత మోతాదులో వాడాలో తెలుసుకొని అనువైన పంట ఎంచుకొని తక్కువ పెట్టుబడితో అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులు వాడి పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చని తెలియజేశారు. 2025-26 సంవత్సరానికి ఒక్కొక్క రైతు సేవ కేంద్రం పరిధిలో 56 చొప్పున 1,169 మట్టి నమూనాలు మండల లక్ష్యం గా కేటాయించారని తెలిపారు .రైతు సోదరులు ఈ అవకాశం నీ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం క్షేత్ర స్థాయిలో మట్టి నమూనా తీయు విధానము గురించి సిబ్బందికి మరియు రైతులకు చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో డి. ధనేశ్వర్ నాయక్, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు లింగ సముద్రంలో పవర్ కట్

**కందుకూరు పెన్ పవర్, మే 2**

నేడు లింగసముద్రంలోని సబ్ స్టేషన్ కింద ఉన్న రెండు నూతన ఫీడర్ల ఏర్పాటు వలన ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ షేక్ ఫిరోజ్ తెలిపారు. పెంట్రాల, రాళ్లపాడు, లింగసముద్రం, వెంగళాపురం, యర్ర రెడ్డిపాలెం లో పవర్ కట్ ఉంటుందని తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని ఫిరోజ్ కోరారు.

## కిషోరి వికాసం వేసవి సెలవులు శిక్షణా కార్యక్రమం

**వేటపాలెం ,పెన్ పవర్,మే 02**

కిషోరి వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ పుష్పవల్లి సూచించారు శుక్రవారం మండల పరిధిలోని వేటపాలెం నాయనపల్లి-1 అంగన్వాడి సెంటర్ నందు శిక్షణా తరగతులు ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి కిషోర్ బాలికలను ఉద్దేశించి మాట్లాడారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ బుల్లమ్మాయి కిషోర్ బాలికల పరిచయం ఒకరికి ఒకరు తెలుసుకోనే విధంగా కృషి చేశారు బాలికలందరూ ఎవరి లక్ష్యాలను వాళ్ళు నిర్దేశించుకోవాలని అందుకు తగ్గ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచించారు ఓఆర్ఎస్ పాఠశాల పరిసర ప్రాంతాల్లోని 11 ఏళ్ల నుండి 18 ఏళ్ల లోపు బాలికలను ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరపరిచారు ఈ శిక్షణ కార్యక్రమాలు మే రెండవ తేదీ నుండి జూన్ 4వ తేదీ వరకు నిర్వహించినట్లు చెప్పారు మంగళవారం శుక్రవారం కిషోరి శిక్షణా తరగతులు జరుగుతాయి అన్నారు ఈ తరగతులను రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు బాల్య వివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించటం డ్రాపోర్ట్స్ లేకుండా చూడటం తదితర విషయాల గురించి క్షుణ్ణంగా వివరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు అన్నపూర్ణ సుప్రద నాగేశ్వరి పాల్గొన్నారు.







# ఎమ్మెల్యే దామచర్ల ఆధ్వర్యంలో అమరావతి సభకు తరలిన తెలుగుతమ్ముళ్ళు

















**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మే 02**

అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభ కార్యక్రమ సభలో పాల్గొనేందుకు ఒంగోలు నియోజకవర్గ శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు,ప్రజలు వేలాదిగా తరలివెళ్ళారు. ఒంగోలు నియోజకవర్గం నుంచి అమరావతికి ప్రజలతో మినీ స్టేడియం నుంచి వెళ్తున్న బస్సులకు ఎంపీ శ్రీ.మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు, బి.ఎన్.విజయ్ కుమార్ జండా ఊపి ప్రారంభించారు. సభకు తరలివెళ్తున్న వారికి అవసరమైన అల్పాహార ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న పర్యవేక్షించారు.

## ప్రకాశం కళాశాల ఫ్యాకల్టీకి పీహెచ్.డి డిగ్రీ



**కందుకూరు పెన్ పవర్, మే 2:**

ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కలవకూరి మోహనరావుకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్.డి డిగ్రీ మంజూరైంది. 2025 ఏప్రిల్ 18న ఆయనకు డిగ్రీ లభించింది. క్లౌడ్ కంప్యూటింగ్ వాతావరణంలో డీప్ లెర్నింగ్ ఆధారితంగా వర్క్‌లోడ్ అంచనా వనరుల కేటాయింపు నమూనాల పనితీరు మెరుగుదల అనే అంశంపై క్లౌడ్ కంప్యూటింగ్, డీప్ లెర్నింగ్ రంగాల్లో పరిశోధన నిర్వహించారు. ఆయన పరిశోధనకు మార్గదర్శకుడిగా డా. బొబ్బా బసవేశ్వరరావు పని చేశారు. వైవా పరీక్షను శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం నుంచి డా. గీతాంజలి నిర్వహించారు. పరిశోధన ఫలితంగా నాలుగు అంతర్జాతీయ జర్నల్స్‌లో పత్రాలు ప్రచురితమయ్యాయి. కాలేజీ కరస్పాండెంట్ డా. కె. రామయ్య మాట్లాడుతూ శ్రమిస్తే సాధ్యమయ్యే లక్ష్యాలకు మోహనరావు బలమైన ఉదాహరణ. ఆయన నిబద్ధత యువ శాస్త్రవేత్తలకు ప్రేరణగా నిలుస్తుంది అన్నారు. టెక్నికల్ డైరెక్టర్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ పరిశోధనను ప్రోత్సహించే వాతావరణాన్ని అందించడమే కాక, ప్రతిభావంతుల అభివృద్ధికి పునాది వేస్తోంది. డా. మోహనరావు విజయం అందుకు నిదర్శనం అన్నారు. ప్రిన్సిపల్ డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ ఈ విజయం కాలేజీ ఖ్యాతిని మరింత పెంచిందన్నారు. వైస్ ప్రిన్సిపల్ వి. హరి బాబు, ఇది విద్యార్థులకు స్ఫూర్తినిచ్చే ఘనత అన్నారు. డాక్టర్ మోహనరావు మాట్లాడుతూ, పరిశోధనలో మద్దతు అందించిన కాలేజీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయం వ్యక్తిగత అభివృద్ధికే కాక, విద్యా ప్రమాణాల మెరుగుదలకు దోహదపడుతుందన్నారు. కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు డాక్టర్ మోహనరావును అభినందించారు.





అమరావతి పున : ప్రారంభం సభా ప్రాంగణం వద్ద మంత్రులు డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, గొట్టిపాటి రవికుమార్, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి.

# ఆంధ్ర రాష్ట్ర ప్రజల కళల రాజధాని త్వరలో సాకారం

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు పెన్ పవర్, మే 2:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కలల కన్న రాజధాని అమరావతి త్వరలో అన్ని హంగులతో సాకారం కానుండటం ,ఎంతో శుభ పరిమాణం అని, రేపటి తరాల భవిష్యత్తు కోసం అద్భుతమైన, అద్వితీయమైన రాజధానిని అందించాలనే దృఢనిశ్చయంతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అమరావతి లో అమరావతి రాజధాని పునః ప్రారంభ కార్యక్రమం లో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొనడం ఆనందదాయకమన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేశారని దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చిత్రీకరించారని కానీ ఇప్పుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మాకు అమరావతి అనే గొప్ప రాజధాని ఉందని ప్రతి ఆంధ్రుడు గర్వంగా తలెత్తుకునేలా నిర్మించబోతున్న విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలిపారు. ఈ సందర్భంగా అమరావతి సభ ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే ఇంటూరి మీడియాతో మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని విధాల సహకరిస్తారన్నారు. రాజధాని లేని రాష్ట్రం నుండి ఒక అమోఘమైన రాజధాని కలిగిన రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అమరావతి రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# నేరాల అదుపులో డ్రోన్ టెక్నాలజీ

## బైపాస్ రోడ్డుపై డ్రోన్‌ను పరిశీలించిన అర్బన్ సీఐ పి రమేష్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 02:**

అంది వస్తున్న సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకొని పోలీసులు శాంతిభద్రతలను పరిరక్షించాలని అర్బన్ సీఐ పి రమేష్ చెప్పారు. శుక్రవారం పోలీసు శాఖకు కేటాయించిన డ్రోన్ల పనితీరును ఆయన పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డులో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ల సహాయంతో అసాంఘీక కార్యక్రమాలకు పూర్తిగా అడ్డుకట్టవేయవచ్చని వివరించారు. ఇప్పటికే పోలీసుశాఖ ట్రాఫిక్ రద్దీ క్రమబద్ధీకరణ నుంచి బహిరంగంగా మద్యపానం సేవించడం, పేకాట, అనుమానాస్పద కార్యకలాపాలు వంటి నేరాల కట్టడికి, శాంతి భద్రతల నిర్వహణకు డ్రోన్ టెక్నాలజీని వినియోగిస్తున్నారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాల సమయాల్లో ట్రాఫిక్ జామ్ అయినా ప్రాంతానికి చేరుకుని డ్రోన్ ద్వారా ఏదైనా వాహనం బ్రేక్ ఫెయిలైందా.? లేదా యాక్సిడెంట్ జరిగిందా? వానకు చెట్టు కూలి రోడ్డుపై పడిందా? అనేది గుర్తించి ట్రాఫిక్ నియంత్రణకు వినియోగించవచ్చాన్నరు. డ్రోన్ల ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిని గుర్తించి చర్యలు తీసుకొనే వీలు



ఉంటుందన్నారు. నేరం జరిగాక పోలీసులు వచ్చి చట్టపరమైన చర్యలు తీసుకోవడం కన్నా ముందస్తు అప్రమత్తతతో నేరాల్ని నివారించడంలో



డ్రోన్లు ఉపయోగపడతాయన్నారు.

## ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న: ప్రత్తిపాటి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 02**

చిలకలూరిపేట : పట్టణంలోని రజక కాలనీలో వేంచేసియున్న శ్రీ ఈశాన్య ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థాన దశమ వార్షిక మహోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానంపై స్వామివారిని దర్శించుకొని, కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. ఈ కార్యక్రమములో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా , పఠాన్ సమద్ , మద్దుమాల రవి, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్ , పుటిగంపు వెంకటేశ్వరరావు , మండవ వెంకట్రావు, ఒంటిపులి వెంకట్, మరియు వార్డ్ నాయకులు పాల్గొన్నారు.

## అమరావతి పున:ప్రారంభ వేడుకకు వెళ్లే బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి

### సభకు వెళ్లే ప్రజలకు ఇబ్బందిలేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మే 02:**

రాజధానిలో నేడు అంగరంగ వైభవంగా జరగనున్న అమరావతి పున: నిర్మాణ పనులు ప్రారంభ వేడుకకు ప్రజల్ని తీసుకెళుతున్న బస్సుల్ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలోని ప్రధాన కూడళ్ల నుంచి సభకు బయలుదేరిన బస్సుల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, సభకు వెళ్లేవారికి ఇబ్బంది లేకుండా బస్సుల్లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, సంతృప్తి వ్యక్తంచేశారు. అమరావతి వెళ్లే ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆహారం, తాగునీరు అందించాలని, మార్గమధ్యంలో బాగా నీడ ఉన్న చోట బస్సులు ఆపి విశ్రాంతి తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. బస్సుల్లో వైద్యసిబ్బందిని అందుబాటులో ఉంచాలని, రాజధాని సభను విజయవంతం చేసి, సంతోషంగా తిరిగి రావాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, సిఐ రమేష్, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పఠాన్ సమాధ్ ఖాన్, గంగా శ్రీనివాసరావు, మద్దుమాల రవి, గట్టినేని రమేష్, తుబాటి శ్రీహరి, వెంకటేశ్వరరావు, నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు మూలం శ్రీ షణ్ముఖి మద్యం దుకాణం

### రోడ్డు మలుపు వద్ద మద్యం దుకాణం ఏర్పాటు








ఎక్సైజ్ అధికారిణి డ్రైవర్ నవీన్ కుమార్



అశ్రేఫున్నిసా బేగం ఎక్సైజ్ సిఐ

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మే, 02**

వీరులపాడు మండలం లోని తోటమూల మలుపు వద్ద మద్యం దుకాణం గ్రామాల ప్రజలకు,వాహనదారులకు తలనొప్పిగా మారింది. రోడ్డు మలుపు వద్ద ప్రమాదాలకు నిలయంగా మారింది.అయితే ఇటీవల ఇక్కడ ఏర్పాటు చేసిన మద్యం దుకాణం వల్ల వాహనాల రద్దీ పెరిగి, రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారు.దీనిపై గ్రామస్తులు త్వరలో ధర్నాకు సిద్ధమవుతున్నారని తెలుస్తుంది. అంతేకాకుండా బస్సు స్టాండు పక్కనే ఉండటం వలన ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు.ముఖ్యంగా లేడీ ప్రయాణికులు రాత్రి సమయంలో ప్రయాణించేందుకుభయపడుతున్నారు. మద్యం దుకాణం యజమాని ఎక్సైజ్ అధికారిణి దగ్గర ఉండే డ్రైవర్ కుటుంబ వ్యక్తి కావడం గమనార్హం. ఎక్సైజ్ అధికారిణి ప్రజలకు కలిగే ఇబ్బందులు గాలికి వదిలేసి,మామూళ్లు మత్తులో బిజీగా ఉంటున్నారని ప్రలు బహిరంగంగా చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే ఎక్సైజ్ అధికారిణి వద్ద డైవర్ గా పనిచేసే కాసాని నవీన్ కుమార్ కార్యాలయానికి సంబంధించిన వ్యవహారాలు,లావా దేవీలు తోపాటు బెల్టు షాపుల యజమానుల వద్ద మాముళ్ల వసూలు చేయటం ఈ ప్రైవేటు వ్యక్తి విధి.అంతే కాకుండా కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటింగ్ చేస్తు ,అదేదో తను ప్రభుత్వ ఉద్యోగిగా ఫీల్ అవుతూ ఎక్సైజ్ శాఖ సమాచారం మొత్తం బహిరంగంగా బయటపెడుతున్నాడు. ప్రైవేటు వ్యక్తి తన పరిధి దాటి ,తాను తాత్కాలికంగా పని చేస్తున్నా అనే విషయం మరిచి ,ఇష్ట రాజ్యాంగ విచ్చలవిడిగా నేనే రాజు నేనే మంత్రి అని వ్యవహరిస్తున్నాడు.బెల్ట్ షాపుల నుంచి నెల నెల ఈ ప్రైవేటు వ్యక్తి వసూలు చేసి ఇస్తున్నాడనే బహిరంగంగా ప్రజలు చర్చ. ఇటీవలఈ వ్యక్తి కుటుంబ సభ్యుల పేరు పై మద్యం దుకాణం రావడంతో పట్టుకుంటానికి పగ్గాలు లేకుండా పోయి ,భారీ ఆదాయ చవిచూసుకునేపాటికి తాను ఎవరనేస్థాయి మర్చిపోయి ప్రవర్తిస్తున్నాడనే ఆరోపణలు. రెండు మండలాలకు బెల్ట్ షాపులపై కేసులు తదితర మద్యం లావాదేవీల కంప్యూటర్ రికార్డ్ వర్క్ మొత్తం ప్రైవేటు వ్యక్తి కనుసన్నల్లోనే జరుగుతున్నాయి .ప్రభుత్వ లావాదేవీలు మొత్తం ఇలా ప్రైవేటు వ్యక్తుల చేతిలో కీలుబొమ్మలా తయారైవటం పై ఉన్నతాధికారులకు అతి తొందర్లో ఫిర్యాదులు చేయనున్నారు.



## కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిన కేంద్ర ప్రభుత్వం

– సిఐటియు జిల్లా నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు



**పెన్ పవర్, మే 2,అద్దంకి**

కేంద్ర ప్రభుత్వం కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసిందని సిఐటియు జిల్లా నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు అన్నారు.కార్మిక దినోత్సవం మే డే కార్యక్రమాన్ని 2 వ తేదీ శుక్రవారం నియోజకవర్గం లోని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామ బస్టాండ్ సెంటర్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలో అధికారం వచ్చిన తర్వాత కార్మికులకు రక్షణగా ఉన్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మికులు పొట్ట గొట్టే విధానాలను అవలంబిస్తూ లేబర్ కోడ్ బిల్లును తీసుకురావడం జరిగిందని ఈ లేబర్ కోడ్ బిల్లును తీసుకురావడం వలన కార్మికులకు ఉన్న హక్కులను కోల్పోవటం జరుగుతుందని, దీని ద్వారా పారిశ్రామిక పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు ఈ బిల్లులో పొందుపరచడం వలన కార్మికులకు తీవ్రమైన నష్టం జరుగుతుందన్నారు.అందువలన ఈ లేబర్ కోడ్ బిల్లును రద్దు చేయాలని కార్మిక వర్గ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ చర్యలకు నిరసనగా మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్తంగా ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సంతమాగులూరు మండలం కన్వీనర్ ఎస్ కె మస్తాన్ బి,అంగన్వాడి వర్కర్స్, యూనియన్ నాయకులు షాకిర మస్తాన్ బి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు వి మస్తాన్, బ్రహ్మానాయుడు, ఆటో వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**వేటపాలెం,పెన్ పవర్,మే 02**

వేటపాలెం మండల చల్లారెడ్డి పాలెం పంచాయితీ పరిధిలోని వివేకానంద కాలనీలో పేకాట స్థావరం పై పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. నిందితుల నుంచి రూ.4,800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మీసాల వెంకటేశ్వర్లు వివరించారు.



## అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించినందుకు అధికారులకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అభినందనలు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మే 2:**

భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోధీ అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమం కు విచ్చేయు సందర్భంగా జిల్లా నుంచి తరలి వెళ్లిన ప్రజలకు కొరకు ఏర్పాటు చేసిన బస్సుల యొక్క కదలికలను తెలుసుకొనుటకు కలెక్టరేట్లో వీక్షణ సమావేశం మందిరంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనది జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కమాండ్ కంట్రోల్ రూమ్ లో బస్సు కదలికలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. జిల్లాలోని ఆరు నియోజకవర్గాల నుండి 380 బస్సులను ఏర్పాటు చేయడమైనదని అన్నారు. అద్దంకి నియోజకవర్గం నుండి 71 బస్సులను ఏర్పాటు చేయడమైనది అందులో 3 వేల మంది, బాపట్ల నియోజకవర్గం నుండి 68 బస్సులలో 2750 మంది, రేపల్లె నియోజకవర్గం నుండి 58 బస్సులలో 2500 మంది, వేమూరు నియోజకవర్గం నుండి 52 బస్సులలో 2250 మంది, పర్చూరు నియోజకవర్గం నుండి 72 బస్సులలో 3 వేల మంది, చీరాల నియోజకవర్గం నుండి 59 బస్సులలో 2500 మంది మొత్తం జిల్లా నుండి 16 వేల మంది




అమరావతి పునర్ నిర్మాణ కార్యక్రమానికి హాజరయ్యారని ఆయన తెలిపారు. బాపట్ల నియోజకవర్గం నుండి వెళ్లే బస్సులకు పొన్నూరు ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన భోజన స్టాల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి భోజనం ఏర్పాటును పరిశీలించారు. బస్సులోని ప్రయాణికులకు అన్ని అందినీయ లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు.నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేసిన నాలుగు భోజన స్టాల్స్ నుండి ప్రయాణికులందరికీ భోజనం అందజేయమైనదని ఆయన తెలిపారు. ఈ బస్సులన్నీ కార్యక్రమానికి ఎటువంటి ఆటకం లేకుండా చేరుకున్నాయని ఆయన తెలిపారు. కార్యక్రమం అనంతరము రాత్రి భోజన సదుపాయాలు కల్పించడమైనదని ఆయన అన్నారు. అన్ని బస్సులు వారి గమ్యస్థానానికి చేరేవరకు కమాండ్ కంట్రోల్ లోని సిబ్బంది ఆ బస్సులలోని అధికారులతో నిరంతరము పర్యవేక్షణలో ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు, కమాండ్ కంట్రోల్ నందు విధులు కేటాయించిన సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నీ విజేత సీతారామపురం జట్టు



**సీతారామపురం పెన్ పవర్ -ఏప్రిల్ 2**

సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామం నందు శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో సీతారామపురానికి చెందిన కెప్టెన్ పాలగిరి సురేష్ సారథ్యంలోని జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని అందుకున్నారు. టోర్నీ విజేతలు ప్రైజ్ మనీ 20 వేల రూపాయలను అందుకున్నారు. రన్నరప్ గా పబ్బులేటి పల్లి జట్టు నిలిచింది. మొదట బ్యాటింగ్ కు దిగిన పబ్బు లేటిపల్లి జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 100 పరుగులు చేయగా సీతారామపురానికి చెందిన కింగ్స్ ఎలెవెన్ జట్టు 101 పరుగుల లక్ష్యాన్ని సునాయాసంగా చేదించింది.విజేతలుగా నిలిచిన కింగ్స్ ఎలెవన్ జట్టు సభ్యులను పలువురు అభినందించారు.

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

# వి ఎస్ యు లో హోరాహోరీగా జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ టోర్నమెంట్

## లీగ్ దశకు చేరిన నాలుగు మహిళా జట్లు.







**వెంకటాచలం,(పెన్ పవర్) మే 02**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో వర్శిటీ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ సాఫ్ట్‌బాల్ మహిళల విభాగ టోర్నమెంట్లో మూడవ రోజు నాక్ అవుట్ దశ పూర్తయింది. ఈ దశలో 95 మహిళా టీమ్ లు పాల్గొనగా మూడు రోజుల పాటు 91 మ్యాచ్ లను నిర్వహించడం జరిగింది. ఈ మ్యాచ్ లలో ఓటమి అనేదే ఎరుగకుండా నిలిచిన నాలుగు టీమ్ లు లీగ్ దశకు చేరుకున్నాయి. హర్యానా రాష్ట్రం రోహతక్ లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ, పంజాబ్ రాష్ట్రం పగ్వారాలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ, మహారాష్ట్ర కొల్హాపూర్ లోని శివాజీ యూనివర్శిటీ, పంజాబ్ రాష్ట్రం అమృత్సర్ లోని గురునానక్ దేవ్ యూనివర్శిటీలకు చెందిన మహిళా జట్లు శనివారం రోజున ఒక్కో జట్టు మిగిలిన మూడు జట్లతో హోరాహోరీగా తలపడనున్నాయి. వీటిలో ఎక్కువ మ్యాచ్ లు గెలిచిన జట్లు విన్నర్, రన్నర్లుగా నిలవనున్నాయి. మ్యాచ్ లు ముగిసిన అనంతరం మహిళా టోర్నమెంట్ ముగింపు వేడుక జరగనుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు , సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి , తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీమతి వి.ఉమా పాల్గొని విజేతలకు బహుమతులను ప్రధానం చేయనున్నారు. ఈ క్రీడా పోటీలు వర్శిటీ ఇన్ ఛార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, వర్శిటీ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, వివిధ యూనివర్శిటీల కోచ్ లు, అంపైర్ లు, రిఫరీల పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

# భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం



**సీతారామపురం పెన్ పవర్ మే 2**

మండలంలోని మారం రెడ్డి పల్లి బసినేనిపల్లి సింగారెడ్డి పల్లి సీతారామపురం గ్రామపంచాయతీలోని నూతి వారి కొట్టాలు గ్రామాల్లో శుక్రవారం గ్రామ వ్యవసాయ సహాయకులు వారికి ప్రత్యామ్నాయ పంటల సాగు భూసార పరీక్షలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారం రెడ్డి పల్లి వ్యవసాయ సహాయకులు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వరి కోతలు ప్రారంభమైనందుకు భూసారం కోల్పోకుండా అదును బట్టి ఆరువతడి పంటల సాగు చేసుకోవాలన్నారు తప్పనిసరిగా పొలాల్లో భూసార పరీక్షలు చేయించుకొని సాయి హెల్త్ కార్డులు పొందాలన్నారు అనంతరం వర్షాధార అరుతడి పంటలపై మట్టి నమూనాలు సేకరణ పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి పొలాల్లో పెద్దపులి

**అర్థవీడు, పెన్ పవర్ మే 2**

పెద్దపులి సంచారంతో నల్లమల సమీపంలోని పల్లె వాసులకు కంటి మీద కునుకు లేకుండా పోతోంది. ఇటీవల అర్థవీడు మండలం మిట్టమీదిపల్లిలో రహదారిపై కనిపించింది. రాత్రి వేళ ఆర్టీసీ బస్సుకు అడ్డుగా వచ్చింది. కొద్దిసేపటికి అక్కడి నుంచి వెళ్లిపోయింది. తాజాగా కొత్తూరు సమీపంలోని పత్తి పొలాల్లో పులి పాదముద్రలను గ్రామస్థులు గురువారం గుర్తించారు. అయ్యవారిపల్లి, వీరభద్రాపురం, చింతమల్లెలపాడు, కొత్తూరు గ్రామాల రైతులు పొలాల కాపలా, పంటకు నీళ్లు కట్టేందుకు రాత్రి వేళ వెళ్తుంటారు. వీరిని ఇప్పుడు పులి భయం వెంటాడుతోంది. ఈ విషయమై అటవీ శాఖ నాగులవరం పరిధి డీఆర్వో ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ.. స్థానికులు సమాచారం ఇచ్చారని చెప్పారు. ఆ గ్రామాల్లో పులి సంచారం ఉందని రైతులు, జీవాల కాపరులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఎన్ సి సి క్యాంపును సందర్శించిన కల్నల్ అరుణ్ కుమార్



**వెంకటాచలం, (పెన్ పవర్) మే 02: 10**

ఆంధ్ర నేవల్ యూనిట్ యన్ సి సి, నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్, క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే సారథ్యంలో యన్ సి సి యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్-3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సరస్వతి నగర్ నందు గల అక్షర విద్యాలయ నందు గత ఐదు రోజులు నుంచి నిర్వహింపబడుతున్నది. ఈ క్యాంపులో శారీరక వ్యాయామం, యోగాసనాలు షిప్ మోడలింగ్,,ఆయుధ శిక్షణ,పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎన్ సి సి జనరల్, సోషల్ అవేర్నెస్,పేరెడ్ ట్రైనింగ్, రిగ్గింగ్,డిజాస్టర్ మేనేజ్ మెంట్, సీమాన్ షిప్,నేవల్ ఓరియంటేషన్, బోట్ వర్క్ తదితర విషయాలపై శిక్షణ నిచ్చారు. మరియు ఫైర్ ఫిట్టింగ్ అంశంపై పెట్టి ఆఫీసర్ ఈశ్వర రావు ఉపన్యసించారు.

ఎన్ సి సి శిక్షణా శిభిరాన్ని క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే తో కలసి కల్నాల్ అరుణ్ కుమార్ కమాండింగ్ ఆఫీసర్, లెఫ్టినెంట్ కల్నల్ ఎన్. దినేష్ సేవా మెడల్ మరియు ఈ క్యాంపుకు డిప్యూటీ క్యాంపు కమాండెంట్ రెండో ఆంధ్ర ఈ.ఎం.ఈ బెటాలియాన్ ఎన్ సి సి, నెల్లూరు వారు క్యాంపును సందర్శించి శిక్షణ నిస్తున్న విధానాన్ని, అన్ని విషయాలు ఆద్యంతం పరిశీలించి, కెడేట్లతో సంభాషించి జరుగుతున్న తీరును తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. సరైన ప్రణాళికతో చక్కటి శిక్షణ,బలవర్ధకమైన ఆహారం కేడేట్లకు అందించి వారిలో ఉత్తమ క్రమశిక్షణ, జాతీయ భావన, జాతీయ సమైక్యత, దేశభక్తి, సేవాభావం ధీరోదాత్త లక్షణాలు, సంపూర్ణ మూర్తి మత్వం పెంపొందేలా చేస్తున్న గణేష్ గొదంగవేను అభినందించారు. కేడేట్లు ఈ క్యాంపును చక్కగా వినియోగించుకుని ఉన్నత స్థాయి కెదగాలని ఎన్ సి సి కేడేట్ అయినందుకు అందరూ గర్వపడేలా మీ పనితనం, సత్ ప్రవర్తన ప్రతిభావంతంగా ఆదర్శంగా ఉండేలా వ్యవహరించాలని నేటి బాల సైనికులైన మీరు భావి సైనికులుగా దేశ సేవ చేయాలని ఆకాంక్షించారు. క్యాంపు కమాన్డెంట్ గణేష్ గొదం గవేతో క్యాంపు గురించి అన్ని విషయాలు చర్చించి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రతి రోజు సాయంత్రం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి కేడేట్లలోని అంతర్గత శక్తులను వెలికి తీసి వారి అభిరుచులను ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించిన వారిలో దాగున్నా సృజనాత్మకతకు మెరుగులు దిద్దుతున్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి క్యాంపు అడ్జటెంట్ ఆఫీసర్ గుండాల నరేంద్ర బాబు,సబ్ లెఫ్టెంట్ మల్లికార్జున రెడ్డి,థర్డ్ ఆఫీసర్లు మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి, పి ఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఈశ్వర రావు, ఆఫీస్ సిబ్బంది సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, సీనియర్ అసిస్టెంట్లు షెహనాజ్ బేగం, కల్పన,జూనియర్ అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సత్య కుమార్ యాదవ్ పర్యటనను విజయవంతం చేయండి

## మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు



**సీతారామపురం, పెన్ పవర్ మే 2**

ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో వింజమూరు మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం వస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ వస్తున్న సందర్భంగా మండలంలోని టిడిపి జనసేన బిజెపి కూటమి కార్యకర్తలు నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల టిడిపి కన్వీనర్ కప్ప ప్రభాకర్ రాజు కోరారు .

# పొదిలిలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం

**పొదిలి, పెన్ పవర్ మే 2**

పొదిలిలో శుక్రవారం ఉదయం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షానికి పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. బలమైన ఈదురు గాలులకు తీగలు తెగిపడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రహదారిపై నీళ్లు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి.

# రాజకీయాలకు బుట్టా గుడ్ బై

**కర్నూలు, మే 2, పెన్ పవర్:** వ్యాపార రంగంలో ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. పారిశ్రామిక, వ్యాపార రంగాల నుంచి రాజకీయాల వైపు వచ్చినవారు చాలా అప్రమత్తంగా ఉంటారు. పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారు. లేకుంటే ఇబ్బందులు తప్పవని వారికి తెలుసు. అయితే ఈ విషయంలో మూల్యం చెల్లించుకున్నారు మాజీ ఎంపీ బుట్టా రేణుక. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చిన రేణుక 2014 ఎన్నికల్లో కర్నూలు ఎంపీగా గెలిచారు. అత్యంత సీనియర్ నేతగా ఉన్న కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి ని ఓడించి లోక్ సభలో అడుగుపెట్టారు. అటు తరువాత రాజకీయంగా తీసుకున్న నిర్ణయాలు ఆమె పాలిట శాపంగా మారాయి. 2014లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం గౌరవప్రదమైన స్థానాలను తెచ్చుకొని ప్రతిపక్షంగా ఉంది. బుట్టా రేణుక ఎంపీగా గెలిచి పార్లమెంట్లో అడుగుపెట్టారు. విద్యాధికురాలిగా, వ్యాపారవేత్తగా బహుముఖంగా గుర్తింపు పొందారు రేణుక. అయితే 2018లో ఆమె టిడిపిలో చేరాలని నిర్ణయించుకున్నారు. అక్కడ నుంచి ఆమె కౌంట్ డౌన్ మొదలైంది. తెలుగుదేశం పార్టీలో చేరినా.. ఆమెకు కోరుకున్న సీటు దక్కలేదు. కనీసం ఎక్కడా సర్దుబాటు కూడా చేయలేదు. దీంతో టీడీపీలోకి వచ్చినట్టే వచ్చి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి వెళ్ళిపోయారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకొనసాగి ఉంటే 2019లో సైతం ఆమెకే కర్నూలు పార్లమెంట్ టికెట్ ఇచ్చేవారు. టిడిపిలోకి వెళ్లి తిరిగి రావడంతో ఆమెకు టికెట్ నిరాకరించారు జగన్మోహన్ రెడ్డి. 2019 నుంచి 2024 మధ్య ఆమె పార్టీకి తన



సమయాన్ని కేటాయించాల్సి వచ్చింది. అయితే అధినేతను ఎలాగోలా ఒప్పించి 2019లో ఎమ్మిగనూరు అసెంబ్లీ టికెట్ ఇప్పించుకున్నారు రేణుక. సిట్టింగ్ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని తప్పించి మరి జగన్ ఆమెకు టికెట్ ఇచ్చారు. బీసీ తారక మంత్రం పనిచేస్తుందని భావించారు. కానీ కూటమి ప్రభంజనంలో బుట్టా రేణుక ఓడిపోయారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి రూపంలో ఆమెకు వ్యతిరేక వర్గం ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ వర్గం వ్యతిరేకించింది. ప్రస్తుతం కూడా వ్యతిరేకిస్తూనే ఉంది. ఇంకోవైపు వ్యాపారంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆమె ఆస్తులు వేలానికి సిద్ధంగా ఉన్నాయి. అటు రాజకీయంగా కలిసి రాక.. ఇటు వ్యాపార పరంగా ఇబ్బంది పడాల్సి వస్తోంది. అయితే రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత వ్యాపార రంగం తిందని ఆమె బాధపడుతున్నారు. అందుకే రాజకీయాలనుంచి నిష్క్రమించాలని ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. చూడాలి ఆమె నిర్ణయం ఎలా ఉంటుందో.

# బొబ్బిలి యుద్ధంలో నెగ్గిన కూటమి


**విజయనగరం, మే 2, పెన్ పవర్:** విజయనగరం జిల్లా బొబ్బిలి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు కూటమి నేతలు. అందుకోసం పెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. ఎలాగైనా మున్సిపల్ పీఠం దక్కించుకోవాలని కూటమి నేతలు, తమ పీఠాన్ని పదిలపరచుకోవాలని వైసీపీ నేతలు ఎవరికి వారే పక్కా స్కెచ్ తో క్యాంప్ పొలిటికల్స్‌కి తెరలేపినా చివరికి కూటమి నేతలే నెగ్గారు. ఈ అంశంతో విజయనగరం జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా రసవత్తరంగా మారాయి. నాలుగేళ్ల క్రితం వైసీపీ దక్కించుకున్న బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ పదవిని ఇప్పుడు అధికార కూటమి దక్కించుకునేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీపై ఎలాగైనా తమ జెండా ఎగురవేయాలని కూటమి చేసిన ప్రయత్నం సక్సెస్ ఫుల్ గా నెరవేరింది. అవిశ్వాసానికి కావలసిన మ్యాజిక్ ఫిగర్ ను సొంతం చేసుకునేందుకు ముందుగానే వైసీపీ కౌన్సిలర్లను తమ వైపు తిప్పుకుంది. బొబ్బిలి మున్సిపాలిటీలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు ఉండగా, అవిశ్వాస తీర్మానంలో చైర్మన్ కు వ్యతిరేకంగా 20 మంది ఓటేస్తే వైసీపీ చైర్మన్ పదవి కోల్పోయే అవకాశం ఉంది. అనంతరం 16 మంది చేతులెత్తి కొత్త చైర్మన్ ను ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుంది. బొబ్బిలి మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 31 వార్డులుండగా, వాటిలో పది వార్డులను టీడీపీ, 20 వైసీపీ, ఒక వార్డు ఇండిపెండెంట్ కైవసం చేసుకున్నారు. అయితే ఆ తరువాత ఒక వైసీపీ సభ్యుడు రాజీనామా చేయడంతో బొబ్బిలిలో మొత్తం 30 మంది కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారు. మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఇండిపెండెంట్ తోపాటు మరో 9 మంది వైసీపీ కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. దీంతో టీడీపీ బలం 20కి చేరింది. ఎమ్మెల్యే బేబీనాయన ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఓటు హక్కు ఉండటంతో అవిశ్వాసం తీర్మానం నెగ్గటానికి




ఎలాంటి ఢోకా లేదు. అవిశ్వాసానికి కావలసిన 20 మంది కౌన్సిలర్లు కూటమికి ఉండటంతో ఓటింగ్ సమయానికి వారిలో ఏ ఒక్కరు చేజారిపోకుండా క్యాంప్ పాలిటిక్స్ కి తెరలేపారు కూటమి నేతలు. వైసీపీ నుండి మద్దతు ఇస్తున్న తొమ్మిది మంది, ఒక ఇండిపెండెంట్ తోపాటు టీడీపీకి చెందిన10 మంది కౌన్సిలర్లను క్యాంప్‌లో ఉంచి నేరుగా ప్రత్యేక బస్సులో బొబ్బిలి మున్సిపల్ సమావేశ మందిరంకి తీసుకువచ్చారు. అయితే ఈ అవిశ్వాస తీర్మానంకు వైసీపీకి చెందిన మిగిలిన పది మంది కౌన్సిలర్లు కూడా హాజరయ్యారు. ఇక మునిసిపల్ సమావేశం ప్రారంభమైన తరువాత అవిశ్వాస తీర్మానం ప్రారంభించారు ఎన్నికల అధికారులు. అలా పెట్టిన అవిశ్వాసంలో కూటమి సభ్యులు 20 మందితో పాటు ఎక్స్ అఫిషియో సభ్యుడు ఎమ్మెల్యే బేబీనాయన కూడా అవిశ్వాస తీర్మానంకి అనుకూలంగా ఓటేయడంతో 21 ఓట్లతో అవిశ్వాసం నెగ్గి ప్రస్తుత చైర్మన్ సావు మురళీ కృష్ణ తన పదవిని కోల్పోయారు. ఆ తరువాత కొత్తగా ఎన్నుకోబోయే నూతన చైర్మన్ ఎవరు అన్న చర్చ కూడా జోరుగా సాగుతుంది. ఇక బొబ్బిలి మున్సిపాలిటీకి టీడీపీ సభ్యుడిని నూతన చైర్మన్ గా ఎన్నిక కావడం లాంఛనమే అయ్యింది.

# వైసీపీ ప్రక్షాళన దిశగా అడుగులు

**విజయవాడ, మే 2, పెన్ పవర్:** వైసీపీని ప్రక్షాళన చేసే పనిలో ఆపార్టీ అధినేత జగన్ తలమునకలయ్యారట. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించాలనే లక్ష్యంతో జగన్ అడుగులు ముందుకు వేస్తున్నారని ఫ్యాన్ పార్టీలో చర్చ నడుస్తోంది. సరికొత్త వ్యూహాలకు పదును పెడుతూ పార్టీని ముందుకు నడిపించాలని జగన్ డిసైడ్ అయ్యారట. ఇప్పటివరకు ఒక లెక్క..ఇప్పుడు ఒక లెక్క అన్నట్లుగా జగన్ పార్టీలో కీలక సంస్కరణలను చేపట్టబోతున్నారని పార్టీవర్గాల్లో టాక్ విన్పిస్తోంది. ఇకనుంచి పార్టీలో వికేంద్రీకరణ విధానం తీసుకురావాలని చూస్తున్నారట. వైసీపీలో దిగువ స్థాయి నుంచే పార్టీ ఎదగాలని వారే బాధ్యులుగా మారి సమర్ధంగా పనిచేయాలని ఆయన గట్టిగా కోరుకుంటున్నారు. అందుకే మొన్నటి పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశంలో చేసిన సూచనలు..నేడు జిల్లా అధ్యక్షులు సమావేశంలో ఇస్తున్న దిశానిర్దేశం రెండింటిని పరిశీలిస్తే..పార్టీని నాయకులకే అప్పగిస్తున్నారన్న టాక్ పార్టీవర్గాల్లో విన్పిస్తోంది. జగన్ అధ్యక్షతన జరిగిన జిల్లా అధ్యక్షుల సమావేశంలో..పార్టీకి జిల్లా అధ్యక్షులే సర్వస్వం అన్నారట. మీరే పార్టీ..పార్టీనే మీరు అని క్లారిటీగా చెప్పేశారు. మీరే అన్ని రకాల బాధ్యతలు తీసుకోవాలని..ఎవరి కోసమో చూడొద్దని సూచించారు. మీకు ఎవరైనా ఆదేశిస్తారేమో అని ఎదురుచూడకుండా సొంత నిర్ణయాలు తీసుకోండి అని జగన్ ఫుల్ ఫ్రీడం ఇచ్చారట. జిల్లా పార్టీకి మీరే యజమానులు..మీ మాటే చెల్లుబాటు అవుతుంది. మీరే మొత్తం జిల్లాలో ఉన్న ఏడు అసెంబ్లీ స్థానాలు, ఒక ఎంపీ స్థానాన్ని గెలిపించే బాధ్యత తీసుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ తో కలుపుకుని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అసెంబ్లీ పరిధిలో రెండు వర్గాలు ఉంటే వారిని కో ఆర్డినేట్ చేసి సమస్యలను పరిష్కారించుకోవాలని సూచించారని సమాచారం. అంతేకాదు బాగా పనిచేయని ఇంచార్జిల విషయంలో కూడా ఒకటికి పదిసార్లు పరిశీలన చేసి..ఆ తర్వాత వారు దారికి రాకపోతే మార్చేసే విషయంలోనూ మీదే కీలకపాత్ర అన్నారు. జగన్ ఇంతలా వారి మీదనే ఎందుకు బాధ్యతలు మోపుతున్నారన్న చర్చ పార్టీ నేతల్లో మొదలైందట. పీఏసీ సభ్యులకూ ఇదే విధంగా సూచించారట. అలాగే జిల్లా అధ్యక్షుల విషయంలో ఈ విధంగానే చెబుతున్నారు. దీంతో జగన్ అధికారాలను వికేంద్రీకరించి పార్టీని గ్రాస్ రూట్ లెవెల్ దాకా తీసుకెళ్ళాలని అనుకుంటున్నారా అన్న చర్చ సాగుతోంది. పార్టీ అధినేత జగన్ అన్నీ ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నారని పార్టీ నేతలు చెప్తున్నారు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావొస్తోంది. ఒకవైపు



వైసీపీ ముఖ్య నేతలు వరుసగా అరెస్ట్ అవుతున్నారు. పైనున్న పెద్దలు దాకా కూడా ఈ అరెస్టులు రావచ్చు అన్న చర్చ సైతం పార్టీలో సాగుతోందట. అందుకే జగన్ అన్నీ చూసుకునే పార్టీని సమిష్టిగా నాయకులు అంతా కలసి నడిపే విధంగా ఈ కొత్త రకమైన రూపుని పార్టీకి అందిస్తున్నారని అంటున్నారు. ఏవైనా అనుకోని అవాంతరాలు ఏర్పడినా ఇబ్బందులు లేకుండా పార్టీ ముందుకు సాగాలని జగన్ ఆలోచిస్తున్నారని అంటున్నారు. పార్టీలో గత పరిస్థితులు ఇపుడు లేవని..అందుకే ఈ నిర్ణయం తీసుకున్నారనే గుసగుసలు పార్టీవర్గాల్లో విన్పిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి ఎటువంటి ఇబ్బంది వచ్చినా తట్టుకుని నిలబడేలా క్యాడర్ బేస్డ్ గా లీడర్ ఓరియేంటెడ్ గా పార్టీని తీర్చిదిద్దాలని జగన్ చూస్తున్నారని టాక్. మరి ఈ కొత్త రకమైన విధానం సక్సెస్ అయితే ఓకే గానీ, చిక్కల్లా అందరికీ బాధ్యతలు ఇస్తే ఎవరు ఏంచేస్తారో అన్న సందేహం పార్టీ అధినేత జగన్ ను వెంటాడుతోందట. ఏది ఏమైనా వైసీపీ అధినాయకత్వం పార్టీని పటిష్టపరిచేందుకు సరికొత్త ఆలోచనలు చేస్తున్నట్లు పార్టీవర్గాల్లో చర్చ నడుస్తోంది

# టచ్ మీ నాట్ గా పవన్

**గుంటూరు, మే 2, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాజకీయాలను బాగానే అలవర్చుకున్నారు. టచ్ మి నాట్ గా ఉండటానికి అనేక కారణాలున్నాయంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితి కనుచూపు మేరలో బాగుపడే అవకాశం కనిపించడం లేదు. అప్పులు చేయాలి. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి. ఇచ్చిన హామీలను అన్నింటినీ అమలు



చేయాలన్నా, నాలుగేళ్ల పాటు కొనసాగించాలన్నా చాలా కష్టమే. ఇప్పుడు సహకరించినట్లు కేంద్ర ప్రభుత్వం భవిష్యత్ లో సహకరించే అవకాశం ఉండకపోవచ్చు. ఎందుకంటే దాని పరిమితులు దానికి ఉంటాయి. ఎన్నికల సమయం దగ్గర పడే కొద్దీ మరింత టైట్ చేసే అవకాశం కేంద్రంలో కనిపిస్తుంది. తనపరిమితమవుతూ.. అందుకే పవన్ కల్యాణ్ ప్రతి విషయంలో పూసుకుని తిరగకుండా తన శాఖకే పరిమితమవ్వాలని నిర్ణయించుకున్నారు. కూటమి ప్రభుత్వమని అంటున్నా అది పూర్తిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పనిచేయడానికే వదిలేశారు. అంటే మంచి జరిగినా, చెడు జరిగినా అది చంద్రబాబు నాయుడు ఖాతాలోకే వెళుతుంది. అమరావతి విషయాన్ని తీసుకుంటే ఇంత నిధులు పెట్టి ఎందుకు ఖర్చు చేయడం అన్న ప్రశ్న జనసేనానిలోనూ ఉంది. కానీ అదే అమరావతి సక్సెస్ అయితే? అదే సంపద సృష్టించే కేంద్రంగా మారితే? అందుకే ఆయన ప్రతి విషయంలో మౌనం పాటించినట్లే రాజధాని అమరావతి నిర్మాణం విషయంలోనూ మౌనంగా ఉండాలని నిర్ణయించారట. మళ్లీ భూసేకరణపై... ఇటీవల చంద్రబాబు నాయుడు అమరావతి రైతులతో సమావేశమై మరో నలభై నాలుగు వేల ఎకరాల సమీకరణను చేయాలని, గ్రీన్ కోర్ ఎయిర్ పోర్టుతో పాటు అనేక వాటికి భూమి అవసరమని ఆయన రైతులతో చెప్పారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తొలుత సేకరించిన 33 వేల ఎకరాలే ఎందుకని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ దానికి తోడు నలభై నాలుగు వేల ఎకరాలు సేకరించాలన్న చంద్రబాబు నిర్ణయాన్ని కూడా తప్పుపట్టలేదు. అలాగే బహిరంగంగా సమర్థించలేదంటున్నారు. మనకు సంబంధం లేని విషయంగా ఆయన వ్యవహరిస్తున్నట్లే కనపడుతుంది. భవిష్యత్ లో బూమ్ రాంగ్ అయినా తాను సమర్థించలేదని చెప్పుకోవడానికి వీలవుతుందని సైలెంట్ గా ఉన్నారనిపిస్తుంది. . ఎంత సింహాచలం ఘటనపై... ఒక్క అమరావతి మాత్రమే కాదు.. ఏ ఘటన జరిగినా పెద్దగా ఆయన స్పందించడం లేదు. తిరుమలలో తొక్కిసలాట జరిగినప్పుడు అక్కడకు వెళ్లి ఊగిపోయిన పవన్ కల్యాణ్ నిన్న సింహాచలంలో గోడకూలి ఏడుగురు మరణిస్తే అక్కడకు వెళ్లకపోవడానికి కూడా కారణమదే అంటున్నారు. తాను అక్కడకు వెళితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడాల్సి వస్తుందని, అందుకే అక్కడకు వెళ్లకుండా కామ్ గా ఉండి జరిగిన ఘటనను మాత్రం ఖండించారు. విచారాన్ని వెలిబుచ్చారు. పైగా హోంమంత్రి వంగలపూడి అనితను కూడా అక్కడ ఘటన జరిగిన తర్వాత తీసుకున్న చర్యలపై ప్రశంసిస్తూ ట్వీట్ చేశారు. దీన్ని బట్టి పవన్ కల్యాణ్ కొంత దూరంగా ఉంటూనే పరిస్థితిని బట్టి తన మూవ్ అవ్వాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుందని పార్టీ నేతలే అభిప్రాయపడుతున్నారు.

# జగన్ అందుకే దూరమా

**గుంటూరు, మే 2, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ ప్రధాని మోదీ పర్యటనకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. అయితే జగన్ తీసుకున్న నిర్ణయం ఎంత వరకూ కరెక్ట్ అన్న ప్రశ్న తలెత్తుతుంది. ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రానికి వస్తుంటే ప్రధాని మోదీని కలిసే అవకాశాన్ని జగన్ తనంతట తానే వదులుకున్నారని కొందరు అంటున్నారు. అదే సమయంలో దూరంగా ఉండటమే మేలన్న అభిప్రాయమూ వ్యక్తమవుతుంది. రాజధాని అమరావతి పనులకు శంకుస్థాపనలు చేయడానికి ప్రధాని మోదీ వచ్చారు. అమరావతికి చేరుకుని కేవలం గంట నుంచి రెండు గంటలు మాత్రమే జగన్ తాడేపల్లిలోని తన ఇంట్లోనే ఉన్న జగన్ గురువారం సాయంత్రం బెంగళూరుకు బయలుదేరి వెళ్లడంతో ఆయన ప్రధానిమోదీ పర్యటనకు హాజరు కూకడదని నిర్ణయించుకున్నట్లు స్పష్టమవుతుంది. ప్రొటోకాల్ అధికారులు జగన్ కు ప్రధాని మోదీ సభకు రావాలని ఆహ్వాన పత్రికను అందించడానికి తాడేపల్లి ఇంటికి వెళ్లినా జగన్ అందుబాటులో లేరని చెప్పడంతో దానిని ఆయన పీఏకు ఇచ్చి వచ్చారు. . సాయంత్రం 5.30 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రాత్రి ఎనిమిది గంటలకు బెంగళూరుకు చేరుకోనుకున్నారు. జగన్ ప్రధాని మోదీ పర్యటనకు దూరంగా ఉండటానికి అనేక కారణాలున్నాయి. మామూలుగా పర్యటనకు వస్తే హాజరయినా పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. కానీ తాను వ్యతిరేకించిన చోట అదే.. రాజధాని నిర్మాణాన్ని ఐదేళ్ల పాటు పక్కన పెట్టి, మూడు రాజధానులంటూ నినాదాన్ని అందుకున్న తాను ఈ కార్యక్రమానికి హాజరు కాకపోవడమే మంచిదన్న అభిప్రాయానికి జగన్ వచ్చి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు. ఒకవేళ ప్రధాని నరేంద్ర మోదీ కోసం వెళ్లి అవమానాల పాలు కావాల్సి వస్తుందేమోనన్న భయం కూడా జగన్ లో ఉంది. అందులోనూ తనకు నచ్చని, మెచ్చని అమరావతి పనులను ప్రారంభించే పనులకు హాజరైతే భవిష్యత్ లో రాజధాని విషయంలో అధికార పార్టీపై విమర్శలు చేయడానికి కుదరదన్న భావనతోనే జగన్ దూరంగా ఉన్నారని అంటున్నారు. జగన్ గా తాను వెళ్లినా.. వెళ్లకపోయినా అక్కడ పట్టించుకునే వారు పెద్దగా ఉండరు. అదే సమయంలో తాను హాజరయితే గత ఐదేళ్లు తాను చెప్పిన దానికి విలువ లేకుండా పోతుంది. మూడు రాజధానులంటూ వచ్చి అమరావతి పనుల నిర్మాణానికి ఎలా వచ్చారంటూ భవిష్యత్ లో జగన్ ను ప్రశ్నించే అవకాశం కూడా ఉంటుంది. అందుకే జగన్ ప్రధాని నరేంద్ర మోదీ కార్యక్రమానికి దూరంగా ఉండటమే మేలు అని నిర్ణయించుకుని ఒకరోజు ముందుగానే బెంగళూరుకు బయలుదేరి వెళ్లారు. రానున్న కాలంలో అమరావతి లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తనకు సంబంధం లేదన్న విషయాన్ని ఆయన స్పష్టం చేయడానికి అవకాశం దొరుకుతుందని కూడా అంచనా వేసుకుని ఆయన విమానమెక్కి వెళ్లిపోతున్నారట.

# 75 ఏళ్లలోనూ... ఏం స్టామినా

**తిరుపతి, మే 2, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందుకే నాలుగు సార్లు ముఖ్యమంత్రి కాగలిగారు. ఆయన నిత్యం జనంలో ఉండేందుకు ఇష్టపడతారు. ఎన్నడూ పార్టీ కార్యాలయంలోనో, తన ఆఫీసులోనో కూర్చుని ఉండటం ఆయనకు చేతకాదు. 1995లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి నేటి వరకూ అదే జరుగుతుంది. వయసు పెరిగే కొద్దీ కొంత అలసట తో పాటు అలసత్వం కూడా వస్తుంది. కానీ చంద్రబాబు లో ఈ రెండు కానరవావు. ఒకరకంగా అదే చంద్రబాబు నాయుడు సక్సెస్ సీక్రెట్ అని చెప్పాలి. ప్రజల్లో ఉండాలని పరితపించడమంటే మామూలు విషయం కాదు. తాను చేయలేని విషయాలను చేయలేనని చెప్పే గట్స్ కూడా లీడర్ అనే వారికి ఉండాలి. అది చంద్రబాబులో పుష్కలంగా ఉన్నాయి. 1995లో అంటే అప్పుడు కొద్దిగా ఓపిగ్గా ఉండబట్టి ప్రతి రోజూ జిల్లాలు తిరిగే వారు. రోజుకు పద్దెనిమిది గంటలు పనిసే ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకున్నారు. 24 %శ% 7 అందుబాటులో ఉండేందుకే ప్రయత్నిస్తారు. ఇటీవల తన పుట్టిన రోజు వేడుకలను జరపుకునేందుకు యూరప్ పర్యటనకు వెళ్లి ఐదు రోజులు గడిపి ఢిల్లీకి వచ్చారు. అర్ధరాత్రి ఢిల్లీకి చేరినా ఉదయం నుంచి కేంద్ర మంత్రులతో వరసగా సమావేశమై రాష్ట్రాభివృద్ధికి సంబంధించి, అనేక ప్రాజెక్టుల గురించి చర్చించారు. ఢిల్లీ నుంచి తిరిగి వచ్చిన వెంటనే ఒంగోలులో హత్యకు గురయిన వీరయ్య చౌదరి అంతిమ సంస్కారంలో పాల్గొనేందుకు ప్రకాశం జిల్లాలోని నాగులుప్పలపాడు బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి మళ్లీ విశాఖకు వెళ్లి కాశ్మీర్ ఉగ్రదాడిలో మరణించిన చంద్రమౌళి భౌతిక కాయానికి నివాళులర్పించారు. నిజానికి ఈ పనులు ఆయన చేయకపోయినా పార్టీ నేతలను లేదా లోకేశ్ ను పంపే వీలుంది. కానీ చంద్రబాబు మాత్రం స్వయంగా వెళ్లి ఈ రెండు ఘటనలకు హాజరై వచ్చిన విషయం అందరినీ అబ్బుర పర్చింది. ఈ స్టామినా నేటి యువతరం నేతలకు ఎందుకు లేదు? అన్న కామెంట్స్ బలంగా వినిపించాయి. ఆయన ఓపికకు హేట్సాఫ్ చెప్పితీరాల్సిందేనని అంటున్నారు. మొన్నటి వరకూ అంటే గత ఐదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కూడా ఇలా పర్యటనలు చేయలేదు. తక్కువలో తక్కువగా ఏదైనా బహిరంగ సభకు మాత్రమే హాజరయ్యేవారు. కానీ చంద్రబాబు నాయుడు పార్టీ కార్యకర్తల హత్య జరిగినా, మరో ఘటన జరిగినా తానే స్వయంగా వెళ్లి పాల్గొనడంతో ఆయన పట్ల మరింత క్రేజ్ పెరగడానికి కారణమయింది. ఫస్ట్ తారీఖు వచ్చిందంటే చాలు... ఇక మొదటి తేదీ వచ్చిందంటే చాటు... చంద్రబాబు కాళ్లు ఒక పట్టాన నిలవవు. నిజానికి తాను స్వయంగా వెళ్లి పింఛన్లు అందచేయాల్సిన అవసరం ఏమీ లేదు. ఎందుకంటే పింఛను మొత్తాన్ని తాను వచ్చిన తర్వాతనే ఒక్కసారిగా నాలుగు వేల రూపాయలకు పెంచారు. దీనికి పెద్దగా ప్రచారం చేసుకోవాల్సిన అవసరమూ లేదు. అయినా సరే ప్రతినెల మొదటి తారీఖు వచ్చిందంటే చాలు.. వెంటనే ఏదో ఒక జిల్లాలో వాలిపోతారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పాటు ఇంటికి వెళ్లి పింఛను ఇస్తారు. అంతటితో ఆగకుండా వారి ఇంట్లోనే టీ తయారు చేసి అందరికీ ఇస్తారు. ఈరోజు కూడా ఆయన నెల్లూరు జిల్లా పర్యటనకు వెళుతున్నారు. వాస్తవానికి రేపు మోదీ పర్యటన ఉన్నందున తాను వెళ్లకుండా ఉండే అవకాశమున్నప్పటికీ తన డైరీని మాత్రం ఆయన మార్చరే మార్చరు. అందుకు నేడు నెల్లూరు జిల్లాలో పర్యటించడమే ఉదాహరణ. మొత్తం మీద చంద్రబాబు నాయుడు ప్రచారం కోసమే

## మరో ఆస్ట్రేలియన్ క్రికెటర్‌పై పాంటింగ్ గురి.. మ్యాక్స్ వెల్ స్థానంలో స్టార్ బ్యాటర్ కు ఛాన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో పంజాబ్ కింగ్స్ కు బిగ్ షాక్ తగలింది. ఆ జట్టు స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ ఐపీఎల్ 2025 సీజన్ మొత్తానికి దూరం అయ్యాడు. చేతి వేలి గాయం కారణంగా ఈ ఆసీస్ స్టార్ మిగిలిన సీజన్ కు దూరమయ్యాడు. బుధవారం (ఏప్రిల్ 30) చెపాక్ వేదికగా చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న మ్యాచ్ లో మ్యాక్సీ ఆడలేదు. మ్యాక్స్ వెల్ లాంటి స్టార్ ఆల్ రౌండర్ దూరం కావడంతో ఇప్పుడు పంజాబ్ కింగ్స్ ఈ ఆసీస్ స్టార్ స్థానంలో ఎవరిని ఎంపిక చేయాలనే డైలమాలో పడింది. ఐపీఎల్ తో పాటు సమాంతరంగా పాకిస్థాన్ సూపర్ లీగ్ జరగడంతో రీప్లేస్ చేయడానికి ఆటగాళ్లు కరువవ్వడమే ఇందుకు కారణం. మ్యాక్స్ వెల్ స్థానంలో పంజాబ్ హెడ్ కోచ్ గా వ్యవహరిస్తున్న రికీ పాంటింగ్.. ఆస్ట్రేలియా వెటరన్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ను తీసుకునే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. స్మిత్ గత ఏడాది మేజర్ లీగ్ క్రికెట్ లో అదరగొట్టాడు. ఈ ఏడాది ప్రారంభంలోనూ సిడ్నీ సిక్సర్స్ తరపున సెంచరీతో మెరిశాడు. స్మిత్ ను తీసుకోవడం మంచి ఎంపికే అయినా పాంటింగ్ మీద విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికే పంజాబ్ జట్టులో మార్కస్ స్టోయిన్స్, జోష్ ఇంగ్లిస్, బార్ట్ లెట్, మ్యాక్స్ వెల్ ఉంటే ఇప్పుడు మరో ఆసీస్ క్రికెటర్ ను పంజాబ్ జట్టులో చేర్చడానికి పాంటింగ్ ప్రయత్నాలు చేయడం ఎవరికీ నచ్చడం లేదు. పాంటింగ్ కావాలనే తమ క్రికెటర్లకు అవకాశం ఇస్తున్నాడని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మ్యాక్స్ వెల్ ఈ సీజన్ లో ఘోర ప్రదర్శన చేశాడు. మెగా ఆక్షన్ లో పంజాబ్ అతన్ని నమ్మి రూ. 4.2 కోట్లకు తీసుకుంటే గుజరాత్ టైటాన్స్ తో జరిగిన తొలి మ్యాచ్ లోనే డకౌటయ్యాడు. ఆడిన తొలి బంతికే సాయి కిషోర్ ఫ్యాన్స్ రివర్స్ స్వీప్ ఆడి ఎల్బీడబ్ల్యూ రూపంలో వికెట్ సమర్పించుకున్నాడు. ఓవరాల్ గా 6 ఇన్నింగ్స్‌లలో కేవలం 48 పరుగులు మాత్రమే చేశాడు. బౌలింగ్ లో 4 వికెట్లు పడగొట్టాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ ఆడిన 10 మ్యాచ్ ల్లో 6 మ్యాచ్ ల్లో గెలిచి 13 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. మరో నాలుగు మ్యాచ్ లు ఆడాల్సి ఉన్న నేపథ్యంలో ప్లే ఆఫ్స్ కు ముందు ఎవరికి ఛాన్స్ దక్కుతుందో అనే విషయం ఆసక్తికరంగా మారింది.

## నన్ను సెలక్ట్ చేయండి.. ఇంగ్లాండ్‌లో టెస్ట్ సిరీస్ గెలిపిస్తా: టీమిండియా వెటరన్ బ్యాటర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరగబోయే ప్రతిష్టాత్మక టెస్ట్ సిరీస్ కు భారత క్రికెట్ జట్టులో స్థానం కోసం టీమిండియా వెటరన్ బ్యాటర్ చటేశ్వర్ పుజారా పోరాడుతున్నాడు. 2023 దక్షిణాఫ్రికా టూర్ లో భాగంగా టెస్టు జట్టు నుంచి ఈ సీనియర్ ప్లేయర్ ను సెలక్టర్లు తప్పించిన సంగతి తెలిసిందే. 2020 నుండి పుజారా ఫామ్ దిగజారుతూ వస్తుంది. గత నాలుగేళ్లలో పుజారా భారత్ తరపున 28 టెస్టు మ్యాచ్ లాడితే యావరేజ్ 30 కంటే తక్కువగానే ఉంది. కేవలం ఒకసారి మాత్రమే మూడంకెల స్కోర్ ను చేరుకోగలిగాడు. నిలకడగా రాణించలేకపోవడం పుజారాకు మైనస్ గా మారింది. తాజాగా తనను సెలక్ట్ చేయాల్సిందిగా పుజారా సెలక్టర్లకు సెలక్టర్లకు సంకేతాలు పంపిస్తున్నాడు. పుజారా మాట్లాడుతూ.. " భారత జట్టులో పోటీ చాలా కఠినంగా ఉంటుంది. 100 టెస్టులాడినా నన్ను పట్టించుకోకపోవడం నిరాశకు గురి చేస్తుంది. అట పట్ల నాకున్న ప్రేమ నన్ను ఇంకా భారత జట్టుకు ఆడాలని ప్రేరేపిస్తుంది. దాదాపు 20 సంవత్సరాలుగా ఇంగ్లాండ్‌లో భారత జట్టు సిరీస్ గెలవలేదు. నాకు అవకాశం వస్తే నా నుండి అత్యుత్తమంగా రాణించి జట్టుకు ట్రోఫీ అందించే ప్రయత్నం చేస్తాను. నేను ప్రస్తుతం మంచి ఫామ్ లోనే ఉన్నాను. డొమెస్టిక్, అంతర్జాతీయ లీగ్ ల్లో రాణిస్తున్నాను". అని పుజారా రెవ్‌స్పోర్ట్జ్‌తో మాట్లాడుతూ అన్నారు.

ఇంగ్లాండ్ తో జూన్ 20 నుంచి టెస్ట్ సిరీస్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ అయిపోయిన వెంటనే వారం రోజుల గ్యాప్ లో భారత జట్టు ఇంగ్లాండ్ కు పయనమవనుంది. జూన్ 20 నుంచి ఇంగ్లాండ్ వేదికగా 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ఆడాల్సి ఉంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ 2025-27 సైకిల్ లో టీమిండియాకు ఇదే తొలి సిరీస్. ఈ సిరీస్ కు భారత జట్టును మే రెండో వారంలో ప్రకటించే అవకాశం ఉంది. ఈ సారి ఇండియా ఎక్కువగా యంగ్ ప్లేయర్లతోనే బరిలోకి దిగబోతుంది. ఇంగ్లాండ్ తో టెస్ట్ సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ లయన్స్ తో యంగ్ ఇండియా రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల సిరీస్ ఆడుతుంది. హెడ్డింగ్లేలో జూన్ 20 న తొలి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. సిరీస్‌లోని మిగతా నాలుగు టెస్టులకు ఎడ్జ్‌బాస్టన్, లార్డ్స్, ఓల్డ్ ట్రాఫోర్డ్ ఓవల్ వేదికలు కానున్నాయి. 2021-22 చివరిసారిగా భారత్ ఇంగ్లాండ్ లో పర్యటించింది. ఈ సిరీస్ 2-2 తో సమంగా ముగిసింది. ఈ ఏడాది ప్రారంభంలో ఇంగ్లాండ్, భారత్ చివరిసారిగా టెస్ట్ సిరీస్ ఆడాయి. భారత్‌తో జరిగే ఐదు టెస్టుల సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతుందని ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రిచర్డ్ గౌల్డ్ ఆశిస్తున్నాడు.

## ఇండియాలో పాకిస్థాన్ స్టార్ క్రికెటర్ల ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్ బ్లాక్.. బాబర్, రిజ్వాన్‌తో పాటు మరో ముగ్గురు



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత ప్రభుత్వం పాకిస్తాన్ స్టార్ క్రికెటర్లపై ఝలక్ ఇచ్చింది. టాప్ ప్లేయర్స్ బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ యొక్క ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్స్ ను బ్లాక్ చేసింది. హసన్ అలీ, షాహీన్ అఫ్రిది, ఇమామ్-ఉల్-హక్ తో పాటు అనేక మంది పాకిస్తాన్ ఆటగాళ్ల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను ఇండియాలో బ్లాక్ చేయబడ్డాయి. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది మరణించిన తర్వాత ఈ చర్య తీసుకోబడింది. ఉగ్రవాద దాడి తర్వాత భారత ప్రభుత్వం డిజిటల్ కంటెంట్‌పై, ముఖ్యంగా పాకిస్తానీ జాతీయులను లక్ష్యంగా చేసుకుని ఈ కఠిన చర్యలు చేపట్టనున్నట్టు తెలుస్తుంది. పాకిస్తాన్ క్రికెట్ ఇన్ఫ్లుయెన్సర్ ఫరీద్ ఖాన్ యొక్క %ఠ% ఖాతాను ఇటీవల భారతదేశంలో బ్లాక్ చేశారు. ఇండియాలో అనేక స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్‌లను నిషేధించారు. ఈ నిషేధించబడిన స్పోర్ట్స్ యూట్యూబ్ ఛానెల్‌లలో పాకిస్తాన్ మాజీ క్రికెటర్లు తన్వీర్ అహ్మద్, షోయబ్ అక్తర్, షాహిద్ అఫ్రిది, రషీద్ లతీఫ్, బాసిత్ అలీ ఖాతాలు కూడా ఉన్నాయి. ఈ లిస్ట్ లో బిబిఎన్ స్పోర్ట్స్, సమా స్పోర్ట్స్ కూడా ఉన్నాయి. కొన్ని రోజుల క్రితం ఇండియాలో పాకిస్థాన్ సూపర్ లీగ్ మ్యాచ్ లు లైవ్ స్ట్రీమింగ్ ఆగిపోయింది. భారత స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ఫ్యాన్‌కోడ్ గురువారం (ఏప్రిల్ 24) ఇండియాలో పాకిస్తాన్ సూపర్ లీగ్ 2025 ప్రసారాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ 11 నుంచి పాకిస్థాన్ సూపర్ లీగ్ ప్రారంభమైంది. మే 18 వరకు జరగనున్న ఈ టోర్నీలో మొత్తం 31 మ్యాచ్ లు జరగనున్నాయి. రావల్పిండి క్వాలిఫైయర్ 1తో సహా టోర్నమెంట్‌లోని 11 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఉగ్రవాదుల నరమేధం తర్వాత.. బీసీసీఐ ఇకపై పాకిస్తాన్ తో క్రికెట్ మ్యాచ్ లు ఆడేది లేదని స్పష్టం చేసింది. తటస్థ వేదికలపైన కూడా పాక్ తో మ్యాచ్ లు ఆడేది లేదని.. ఇది ఫైనల్ అని తేల్చి చెప్పింది బీసీసీఐ. దీని ప్రకారం భారత్, పాకిస్థాన్ జట్లు ఇకపై కేవలం ఐసీసీ టోర్నీల్లో మాత్రమే తలబడనున్నాయి. ఐసీసీ ఈవెంట్స్ లో కూడా రెండు జట్లు ఒక గ్రూప్ లో ఉండేందుకు వీలు లేదని ఐసీసీ తేల్చి చెప్పింది.

## ఇప్పుడు బుట్ట బొమ్మ పరిస్థితి ఏంటి..?

డిజైనర్ డ్రెస్‌లో కరిష్మా తన్నా అబ్బురపరిచే క్లిక్‌లు





బుట్ట బొమ్మ పూజా హెగ్డే టాలీవుడ్ లో టాప్ హీరోయిన్ గా కొనసాగింది ఐతే రాధే శ్యాం తర్వాత సడెన్ గా ఆమెకు ఛాన్సులు రాకుండా పోయాయి. తెలుగులో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ కి సినిమాలు చేస్తే వర్క్ అవుట్ అవుతుంది కానీ ఒక్కటంటే ఒక్క ఆఫర్ కూడా ఆమెకు రాలేదు. గుంటూరు కారం సినిమా నుంచి ఆమె ఎగ్జిట్ అవ్వడం కూడా పూజా హెగ్డే తెలుగు ఆఫర్లు రాకపోవడానికి కారణమని అంటారు. ఐతే తెలుగులో పరిస్థితి ఇలా ఉంటే కోలీవుడ్ లో అరకొర అవకాశాలతో నెట్టుకొస్తుంది పూజా హెగ్డే. ఓ పక్క బాలీవుడ్ లో కూడా సినిమాలైతే చేస్తుంది కానీ అక్కడ సక్సెస్ రేటు చాలా తక్కువ ఉంది. సల్మాన్ తో చేసిన సినిమా ఫ్లాప్ అవగా రీసెంట్ గా వచ్చిన షాహిద్ కపూర్ దేవ్ కూడా నిరాశ మిగిల్చింది. నెక్స్ట్ అమ్మడు వరుణ్ ధావన్ తో సినిమాకు రెడీ అవుతుందని తెలిసింది. ఐతే లేటెస్ట్ గా అమ్మడు కోలీవుడ్ హీరో సూర్యతో ఒక సినిమా చేసిన విషయం తెలిసిందే. తమిళ్ లో క్రేజీగా తెరకెక్కిన ఈ సినిమా తెలుగులో కూడా రిలీజైంది. ఐతే ఆ సినిమా మీద ఎన్నో ఆశలు పెట్టుకున్న పూజా హెగ్డే తీరా రిజల్ట్ చూశాక డిజప్పాయింట్ అయ్యింది. సూర్య వింటేజ్ లుక్స్, మాస్ యాక్షన్ ఇవన్నీ ఉన్నా కేవలం కొద్దిమందికి అది కూడా కార్తీక్ సుబ్బరాజ్ స్టైల్ సినిమాలను ఇష్టపడే వారికే ఈ మూవీ నచ్చుతుంది. అందులోనూ పూజా హెగ్డే డీ గ్లామర్ లుక్ ఆమెకు అసలు సూటవ్వలేదు. పూజా బేబీ సినిమాలో ఉంది అంటే గ్లామర్ షో నెక్స్ట్ లెవెల్ అనేలా ఉంటుంది. అదే ఎక్స్ పెక్టేషన్స్ తో సినిమాకు వెళ్లిన వారు నిరాశ చెందుతున్నారు. పూజా హెగ్డే కూడా ఇక మీదట ఇలాంటి సినిమాలే చేయాలని అనుకుంటున్నా అంటూ చెప్పగా అమ్మడు ఈ సినిమా రిజల్ట్ తో షాక్ అయ్యే ఉంటుంది. కొంతమంది హీరోయిన్స్ డీ గ్లామర్ లుక్, నో మేకప్ లుక్ తో తమ అభినయంతో మెప్పిస్తారు. కానీ పూజా హెగ్డేకి గ్లామర్ పరంగానే క్రేజ్ ఉంది. సో తప్పకుండా అమ్మడు ఈ టైప్ రోల్స్ చేస్తే ఆమె కెరీర్ కి హెల్ప్ అవ్వడం సంగతి అటుంచితే ఉన్న ఇమేజ్ కూడా పోయి అసలు ఏ ఛాన్స్ లు రాకుండా ఉంటాయి. పూజా హెగ్డే మాత్రం ఈసారి తన నటనతో ఆడియన్స్ ని మెప్పిస్తా అని అనుకోగా రియాక్షన్ మాత్రం ఆమెను షాక్ అయ్యేలా చేస్తుందని చెప్పొచ్చు.



నీలి రంగులో నికితా దత్తా యొక్క ట్రెండీ ఫోటోషూట్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com